అ మె రి క న్ కె మే రా
ఇపుడే వచ్చినది. అమెరికన్ గ్లిక్సు కెమేరా. పసిబిడ్డ గూడ దీనితో మంచి ఫోటోలు తీయవచ్చును. ప్రతి కెమేరాతో తోలుసంచి, 16 ఫోటోలకు ఫిలిములు. ఉచితము. ఖరీదు రు 18/- పోస్టేజి రు 1/4
PARKER WATCH Co.
166, Harrison Road Calcutta. 7

ఆంధ్రపత్రిక

ఆయుర్వేద యింజక్షన్లు
అఖిల భారత ఆయుర్వేదిక్ కాంగ్రెసువారిచే బంగారు పతకము లివ్వబడినవి.
వివరములకు వ్రాసి తెలిసికొనండి.
అపోలో ఫార్మస్యూటికల్ వర్క్సు, లిమిటెడ్.,
ప్రతాప్‌గంజి, బరోడా.

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 134 SATURDAY 14th AUGUST 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

జమీందారీరద్దుబిల్లుప్రతిపాదనతిర్గివాయిదా

శాసనసభ కాంగ్రెసుపక్షంలో అధిష్ఠానవర్గ సూచనలపై భిన్నాభిప్రాయం

అమలుజరిపే పద్ధతుల విచారణకు ప్రత్యేకకమిటీ స్థాపనకు నిర్ణయం

చెన్నపట్నం, ఆగస్టు 13: జమీందారీ రద్దుబిల్లులో ఈనాములనుగురించి కాంగ్రెస్ హైకమాండువారు సూచించిన విధానములలో ఏ ఒకదానిని అమలుజరుపుట దుర్ఘటమని మద్రాసు శాసనసభ కాంగ్రెస్‌పార్టీలో అనేకులు అభిప్రాయ పడినందువల్ల బిల్లు శాసనసభలో ప్రవేశపెట్టుటకు తాత్కాలికంగా ఒక మాసంవరకు వాయిదా వేయబడింది. హైకమాండువారి ఉత్తరువులనుగురించి పార్టీ కార్యవర్గంచేసిన సూచనపైగాని, ఉత్తరువులలో ఏ ఒకదానిపైనగాని పార్టీ సభ్యులలో సమాధానం కుదురలేదు. అందువల్ల ఈ ఉత్తరువులను పరిశీలించి ఒక పరిష్కారమార్గమును సూచించుటకు గాను 11 మంది సభ్యులుగల ఒక కమిటీని నియమించుటకు పార్టీ నిశ్చయించింది. ఈ నూత్న పరిష్కారమార్గమును గూర్చి తిరిగి ఢిల్లీలో హైకమాండువారితో చర్చించుటకుకూడా నిర్ణయమైనది

మద్రాసు శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నిన్న సాయంకాలం 5-30 గంటలకు శ్రీ ఓలంచూరి పెదరామస్వామిరెడ్డిగారి అధ్యక్షతన శ్రీంద సమావేశమైంది.

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు కాంగ్రెస్ హైకమాండువారి ఉత్తరువులలో ఈనాములకు సంబంధించినంతవరకు సభ్యులకు చదివి వినిపించినారనీ, ఈనాముల గురించి హైకమాండువారు ఈ క్రింది మూడు విధానములను సూచించి, వీనిలో ఏదో ఒక విధానం అవలంబించబడవలెనని ఉత్తరువు చేసినట్లు సభ్యులకు తెలిపినారనీ తెలియుచున్నది. (1) 1936 ఎస్టేట్సులాండ్ ఆక్టులో ఎస్టేట్లుగా నిర్ణయించబడిన ఈనాములను బిల్లులోనుంచి మినహాయించుట లేక (2) ఈనాములకు "పూర్తి నష్టపరిహారం" మిచ్చుట లేక (3) ఈనాము భూములను రైతులకు ఈనాందార్లకు సమానముగా పంచియిచ్చుట.

మూడవ విధానంలో ఈనాందార్లకు నష్టపరిహారమేదీ చెల్లించ నవసరంలేదనీ, భూములు బొత్తిగా చెక్క చెక్కలనునట్లు గాకుండ జాగ్రత్త వహించవలెననీ కూడా హైకమాండువారు సూచించినట్లు తెలియుచున్నది. వీనిలో మూడవ విధానము నవలంబించవలెనని పార్టీ కార్యవర్గం మొన్నరాత్రి రామావేశంలో నిర్ణయించినదని మంత్రి వెంకట్రావుగారు పార్టీకి తెలియచేసినారట. తమ వ్యక్తిగతాభిప్రాయం మెట్టున్నప్పటికీ హైకమాండువారి ఉత్తరువులను పాటించుట తమ ధర్మమని తెలుపుచున్నారని చెప్పినారట.

పై మూడు విధానాలను గురించి మూడు గంటలసేపు చర్చజరిగింది. మరల రెండు విధానాలకు రెవిన్యూ మంత్రిగారు, ఆర్. వి. స్వామినాథన్ మొదలగువారు అంగీకరించలేరు. మూడవ విధానం ఆచరణలో దుర్ఘటమని కొందరు సూచించిరి.

(4వ పేజి చూడుడు)

ఆగస్టు 31వ తేదీ వరకు గడువు

భాషారాష్ట్ర సంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 12: "భాషారాష్ట్రశ మిషను జారీచేసినప్రశ్నావళికి సమాధానములు పంపుటకు ఇంకా కొంత వ్యవధి కావలెనని ప్రజలనుండి అసంఖ్యాకములగు విజ్ఞప్తులు వచ్చుటచేత సమాధానములను పంపు గడువు ఆగస్టు 31 తేదీ వరకు పెంచబడినది" అని భారత ప్రజా పరిషత్ కార్యాలయం వారు ప్రకటించుచున్నారు.

హైదరాబాద్ అభివృద్ధి సంఘ అధ్యక్షతకు నైజాం2వకుమారుని రాజీనామా: నవాబ్ స్థితివైఢిల్లీవర్గాలఊహ

న్యూఢిల్లీ, ఆగస్టు 12: హైదరాబాదు అభివృద్ధిసంఘ అధ్యక్షతకు నైజాం రెండవ కుమారుడు మోయిజ్జామ్ ఝా బహదూర్ రాజీనామా ఇచ్చినట్లు రూఢిగా తెలుస్తున్నది. బెరార్ యువరాజు హైదరాబాద్ సర్వసేనాని పదవికి రాజీనామా ఇచ్చినట్లు నిన్న వెల్లడిఅయినది. వీరిరువురి రాజీనామాలకూ కారణం పాలకవర్గంతో వీరికి ఏర్పడిన అభిప్రాయ భేదాలు, వారి యెడల ప్రస్తుతం అధికారంలో ఉన్న రాజకీయపక్షం అనుసరించుతున్న సహాయ నిరాకరణ వైఖరి అని తెలుస్తున్నది.

నైజాం కుమారుల రాజీనామాల వార్తలను స్థానిక హైదరాబాదు వర్గములు ధృవపరచుట లేదు.

నైజాం మంత్రివర్గంలోఉన్న నల్గురు హిందూ మంత్రులలో ముగ్గురు రాజీనామా ఇచ్చారు. నాల్గో మంత్రి పింగ్లి వెంకట్రామారెడ్డిగారు దీర్ఘకాలపు సెలవుమీద ఉన్నారు. ఈ కారణంగా హైదరాబాదులో పరిపాలనాధికారం పూర్తిగా మీర్ లాయక్ అలీమజ్లిస్ ప్రతినిధుల హస్తగతం అయిపోయినదని ఇక్కడ భావింపబడుతున్నది. నైజాంకుమారులిరువురూ రాజీనామా ఇవ్వడంతో ఈ అభిప్రాయానికి ఎక్కువబలం చేకూరింది, వీరిరువురూ భారతదేశంయెడల చాలా అనుకూలాభిప్రాయాలు కలవారని ప్రతీతి.

సంస్థానం భారత సమితిలో చేరడం ఆధారంగా భారత హైదరాబాదు సమస్యాపరిష్కారాన్ని పదనిష్ఠని ఇత్తేహాద్ ముస్లిమీన్ చేతుల్లో నైజాం నవాబుగారు పూర్తిగా కీలుబొమ్మ అయిపోయిఉన్నట్లు ఈ సంఘటనలవల్ల విస్పష్టమౌతున్నదని ఢిల్లీ రాజకీయవర్గాలు అభిప్రాయ పడుతున్నారు.

ఇండియాకు జర్మన్ యంత్ర సామగ్రులు

న్యూఢిల్లీ, ఆగస్టు 12: గత యుద్ధంలో జర్మనీ ఇండియాకు కలగజేసిన నష్టానికి పరిహారంగా, జర్మనీ యంత్రసామగ్రిలోరు 41, 81, 833 లు విలువగల సరకు ఇండియాకు ఇవ్వబడినదని వాణిజ్య శాఖామంత్రి శ్రీ. సి. నియోగి ఆంధ్ర శాసనసభలో ప్రశ్నోత్తరాలసమయంలో తెలియజేశాడు. 1948 మే నెలవరకు మనకు 91, 63, 227, రూపాయలను వివిధ వస్తువుల రూపంలో జర్మనీ మనకు పరిహారం చెల్లించినదని ఆయన తెలియజేశాడు.

(యు. పె.)

రాష్ట్రనిర్మాణం గురించి ఆంధ్ర రాయలసీమ మహాసభల ఒప్పందం

కృష్ణానదీతీరానరాజధాని; అనంతపురంలో హైకోర్టుస్థాపన

అన్నింటా జిల్లావారి ప్రాతినిధ్యానికి అంగీకారం

చెన్నపట్నం, ఆగస్టు 13: ఆంధ్రమహాసభ అధ్యక్షులు ఎం. ఆర్. అప్పారావు, రాయలసీమ మహాసభ అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారలు, నేడు గవర్నమెంటు హౌసులో సమావేశమై భాషారాష్ట్ర నిర్మాణముల గూర్చి చర్చించి సాధ్యమైనంతవరకు ఏకగ్రీవమైన సమాధానముల పంపుటకు నిర్ణయించిరి. సాధ్యమైనంతవరకు శ్రీబాగ్ ప్యాక్టును మన్నించుటకును, శాసనసభలలో సర్కారులకు, రాయలసీమకు 7.5 నిష్పత్తిలో ప్రాతినిధ్యము ఇచ్చుటకును, రాయలసీమ ఆర్థికాభివృద్ధి దృష్టిలోనుంచుకొనుటకును, హైకోర్టు రాయలసీమవారు పుచ్చుకొనుటకు, రాజధానీనగరము కృష్ణానదీతీరమున నిర్మించుటకు రాయలసీమకు ప్రత్యేకవిశ్వకళాపరిషత్తును ఏర్పరుచుటకును, మిగతా ప్రధాన విషయములు, వివరములు పరస్పర సంప్రదింపు సమ్మతితో నిర్ణయించుకొనుటకు తీర్మానించిరి.

సమావేశమునకు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యదేవర కాళేశ్వరరావు, జి. వెంకటరెడ్డి, ఎన్. రంగారెడ్డి గారలు హాజరై చర్చలలో పాల్గొనిరి. ఆంధ్రరాష్ట్రనిర్మాణమునకు రాయలసీమ సభ్యులు సైమరతులపై అభ్యంతరములేదని తెలిపిరి.

విశాఖజిల్లాను రెండుగా విభజించుటకు అంగీకరించిరి. ఈ విధముగా రాయలసీమ జిల్లాలలు 5 కోస్తా జిల్లాలు 7 కాగలవు.

రాయలసీమకు ప్రత్యేక విశ్వవిద్యాలయం

తిరుపతి, ఆగస్టు 12: ఈ పట్టణ మునిసిపల్ కౌన్సిలు సమావేశం శ్రీ సి. ఎస్. రామయ్యగారి అధ్యక్షులను నిన్న జరిగెను. రాయలసీమ జిల్లాల విద్యార్థులకుగాను తిరుపతిలో ఒక విశ్వవిద్యాలయమును ఏర్పాటు చెయ్యవలసిందను తిరుపతి దేవస్థానంవారిని కోరుమను, ఈ విషయంలో దేవస్థానంవారికి తను సహాయం చెయ్యవలసిందని ప్రభుత్వమును కోరుమను, ఒక తీర్మానం చేసిరి. పురపాలక సంఘ వార్షికోత్సవము జరుగుటకు రు. 1000 లను మంజూరు చేసిరి. ఆ సందర్భంలో మునిసిపల్ ఆఫీసులన్నిటిలోను మహాత్ముని శిలా విగ్రహమును ప్రతిష్ఠించుటకును, మునిసిపాలిటీ అధీనంలోనున్న పాఠశాలకు గాంధీజీ చాయాచిత్రములను పంపించుటకును నిర్ణయించిరి. స్వాతంత్ర్యోత్సవము జరుపుటకు రు. 75 లను మంజూరు చేసిరి.

భాషారాష్ట్ర విచారణ సంఘం

తిరుపతి ఘనపాలక సంఘ మాజీ అధ్యక్షులు శ్రీ ఎం. శ్రీనివాసాచారి గారి భాషారాష్ట్ర విచారణసంఘం ఎదుట తమ అభిప్రాయములు తెలియజేయుటకు రావలసిందని మద్రాసు ప్రభుత్వము ఆహ్వానించెను.

అంధ్రేతరులఅక్రమ కోర్కెలవిమర్శ

ఆంధ్రకాంగ్రెస్ కార్యదర్శి హెచ్చరిక

విజయవాడ, ఆగస్టు 12: ఆంధ్ర రాష్ట్రకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల, ఓబులరెడ్డిగారి విగంగా వ్రాస్తున్నారు:-

"తమిళనాడు, కర్ణాటక, కాంగ్రెసు సంస్థలకు చెందిన కొందరు బాధ్యతగల సభ్యులు నేలం జిల్లాలోని ఎగువూరు,

(4వ పేజి చూడుడు)

కాశ్మీర్‌లో దుండగీళ్ల అకృత్యాలు

ముస్లిం మహాసభ ప్రముఖుని రాజీనామా

శ్రీనగర్, ఆగస్టు 11: కాశ్మీర్ ముస్లిం మహాసభలో అత్యున్నత సభ్యులలో ఒకడగు మౌల్వీ అబ్దుల్లాషా తన సభ్యత్వమునకు రాజీనామానిచ్చి జాతీయ మహాసభలో చేరుటకు నిశ్చయించెను, కాశ్మీర్ లోయపై పాకిస్థాన్ మద్దతుతన్న దుండగీండ్రు వచ్చి చేసిన కృత్యములు తన కళ్లు తెరిచినవనీ, అట్టి రాక్షసులకు సహాయంచేసే సంఘములో తానిక ఉండజాలననీ అబ్దుల్లాషా ప్రకటించెను.

కాశ్మీర్‌రంగానికి పాకిస్థాన్ కొత్తసేన

యుద్ధంలో శత్రువుకు విపరీత నష్టాలు

శ్రీనగర్, ఆగస్టు 10: లేరంగానికి ఈశాన్యంగా ఉన్న కీలక స్థావరములను వశపరచుకొనుటకు గత 2 రోజులనుండి శత్రువు క్రొత్తి సైన్యములను తెచ్చుకొంటూ పెద్ద అగ్రదళములతో తీవ్రయుద్ధము చేయుచున్నాడు. మోర్టారు బాంబులతో 40 కొట్లను కాల్చినమీదట శత్రువు ఒక్కుమ్మడిగా మనసేనలపైకి విరుచుకుపడినాడు. కాని వానికి మనసేనలు జయప్రదంగా జవాబుచెప్పి పంపినవి. ఈసందర్భంలో శత్రువుకు విపరీత జననష్టంకూడా సంభవించినదని ఆ. ప్రె. విలేఖరి ఒకరు శ్రీనగర్ నుండి తెలుపుచున్నాడు.

యుద్ధరంగ స్థితి

న్యూఢిల్లీ, ఆగస్టు 12 పోజిలాకనుమ వద్ద ఒక చిన్న సంఘర్షణతప్ప కాశ్మీర్ యుద్ధరంగంలో గత 24 గం. లో ఆస్థితి చెప్పుకోతగిన విశేషమే మీ లేదని రక్షణ మంత్రివర్గం నేటి రాత్రి ప్రకటనలో తెలుపుచున్నది. అయితే అన్ని రంగాలలోనూ ఉభయపక్షాలూ ఫిరంగి, తుపాకిపోరాటం మాత్రమే సాగిస్తున్నారు. పోజిలా కనుమకు పశ్చిమంగా శత్రువులు ఆగస్టు 10 తేదీ మనస్థానములపైదాడిజరిపిరి. గాని 15 మంది జననష్టంతో తిరిమివేయబడిరి.

ఈ రీరంగంలో విఫలదాడులు

పూంచ్ పశ్చిమంగా భారత ఫిరంగి దళం, 400 పాకిస్థాన్ సైనికులు గల ఒక దళముపై లెలపడి, గత 24 గంటలలో శత్రువులకు చాల జననష్టం కలిగించినదని, తెలియుచున్నది. చెరరువాటుగా శత్రువు చేయుచున్న దుష్టులను గూడా మన కాల్పులు భగ్నం చేయుచున్నదని శ్రీనగర్ నుండి వార్తలు వచ్చుచున్నవి.

పూంచ్ వెనుక రాజదారులపై సామానులను వానికొని పోవుచున్న కంటగాడిలపైన, వాహికలపైన, కాపలా సైనికులపైన మన తుపాకీ సైనికులు నూటా పెబ్బలుకొట్టి చాల నష్టము కలిగించిరి. ఈ సంఘర్షణలో 2 శత్రు ఫిరంగులు ధ్వంసమాయనవి.

దేశఆర్థికపరిస్థితిచర్చకుఅధి నివేశ మంత్రివర్గ అవసరసమావేశం

[ఆంధ్రపత్రికవిలేఖరి]

న్యూఢిల్లీ, ఆగస్టు 12: 14-వ తేదీన అతిముఖ్యమైన భారత మంత్రివర్గ సమావేశము జరుగునని లాఏవర్గములవారు అనుకొనుచున్నారు. మంత్రివర్గమువారిని కలిసికొని దేశమునందలి ప్రస్తుత ఆర్థికస్థితిని చర్చింపవలసినదిగా భారత రాజకీయరంగములో ప్రధాన పాత్ర వహించుచున్న అరడజనుమంది, సోషలిస్టునాయకు డగు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌గారితో సహా ఆహ్వానింపబడియున్నారు.

మోలటావ్‌తో తిరిగి పశ్చిమరాజ్య ప్రతినిధుల సమావేశం

క్రెమ్లిన్ భవనంలో రెండున్నరగంటలసేపుచర్చ

మాస్కో, ఆగస్టు 12: పశ్చిమ మిత్రమండలి ప్రతినిధులు నేటిరాత్రి మరల, సోవియట్ విదేశాంగమంత్రియైన మొలటావ్‌ను కలుసుకొని సంభాషించిరి. ఈ సంభాషణలు క్రెమ్లిన్ భవనంలో 2 గంటల 40 నిముషముల సేపు జరిగినవి. జర్మనీ సమస్యపై సోవియటు రష్యాతో ఒక సమాధానమునకు రావలెనన సంకల్పముతో మిత్రమండలి ప్రతినిధులు సోవియటు అధికారులతో సంప్రదింపులు ప్రారంభించి యిప్పటికి 15 రోజులైనది. ఈ 15 రోజులలోను 5 పర్యాయములు మొలటావ్‌ను కలుసుకొనిరి. నేటిరాత్రి సమావేశం అయిదవది. ఇదే ఆఖరి సమావేశమని చెప్పబడలేదు. ఇంకా సమావేశములు జరిగే అవకాశమున్నట్లు, అమెరికన్ రాయబారి బెడెల్ స్మిత్ సమావేశానంతరం పత్రికావిలేఖరులతో అనెను.

డొంగవ్యాపారస్థులపై రష్యన్ సేనల ముట్టడి

హాంగ్ కాంగ్ ప్లాంకోస్థిత డొంగ వ్యాపారస్థులపై రష్యన్ పోలీసులు, సైనికులు యివ్వాళ ముట్టడి ప్రారంభించి, బ్రిటిష్ ఆక్రమిత బెర్లిను నగర ప్రాంతంలో 50 గజాలమేరవరకూ చొచ్చుకొని వచ్చిరి. కాని బ్రిటిష్ మిలిటరీ పోలీసులు జోక్యం కల్పించుకోగానే, రష్యన్ సైనికులు పోలీసులు తమ ప్రాంతములోనికి మరలిపోయిరి అని జర్మన్ వార్తాసంస్థ తెలిపెను.

పోట్సు డామర్‌పోట్, కొంత సోవియట్ ప్రాంతంలోనూ, కొంత బ్రిటిష్ ప్రాంతంలోనూ ఉన్నది. యిది మొదటి నుంచి డొంగవ్యాపారస్థులకు అనువైన చోటు. ఇటీవల బెర్లిన్ పోలీసుదళం రెండుగా చీలిపోయి తరువాతి యిక్కడి డొంగ వ్యాపారం మరింత హెచ్చింది. బ్రిటిష్ ప్రాంతంలో పోలీసులు దాడి ప్రారంభించగానే సోవియట్ ప్రాంతంలోకి, సోవియట్ ప్రాంతంలో దాడి ప్రారంభించగానే బ్రిటిషు ప్రాంతంలోకి పారిపోవుట డొంగ వ్యాపారస్థులకు పరిపాటి.

వాల్టర్ జార్జి స్మిత్ అనే బెర్లిన్ కంట్రాక్టర్‌ను మొన్న ఆదివారంనాడు రష్యన్లు అరెస్టుచేసి ఖైదులో ఉంచినట్లు నేడు తెలియవచ్చెను.

రాయబారుల నియామకానికి ఇండియా పోర్చుగల్ ప్రభుత్వాలనిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 12: ఇండియా పోర్చుగల్ ప్రభుత్వములు రాయబారులను నియమించుకొనుటకు నిశ్చయించినవి.

ఈ సందర్భమున విదేశాంగ శాఖవారు కూర్చించిన ప్రకటనయిట్లున్నది: "ఇండియా ప్రభుత్వమువారును, పోర్చుగలు ప్రభుత్వమువారును ఉభయదేశముల మధ్య సుహృద్భావమును పెంపొందించుకొన గోరినవారై భారత రాయబార వర్గమును లిస్బన్‌లోను, పోర్చుగీస్ రాయబార వర్గమును ఢిల్లీలోను యేర్పరుప నిశ్చయించియున్నారు."

కార్మిక తగాదా రెచ్చగొట్టే యత్నం

8 మంది అరెస్టు

విశాఖపట్నం, ఆగస్టు 13. సింధియా కాలనీలో కార్మిక తగాదా రెచ్చిపెట్టుటకు యత్నించుచున్నారనే ఆరోపణ కింద హార్బర్ పోలీసు ఇన్‌స్పెక్టరు వి. వెంకట రమణగారు నిన్న ఉదయం డి. సాంబమూర్తి, ఈ. సీతారామయ్య, పి. రామయ్య, పి. వీరాస్వామి, టి. ఎస్. రాములు, ఓ. అప్పలస్వామి, సి. హెచ్. బాపయ్య, డి. సింహాద్రి అను వారలను అరెస్టుచేసిరి.

ఇండోనీషియా సమస్యాపరిష్కారమునకు డచ్చి ప్రభుత్వశ్రద్ధ

హాలెండ్‌శాసనసభలో నూత్నప్రధాని డ్రెస్ హామీ

హేగ్, ఆగస్టు 12: డచ్చి ఇండోనీషియాప్రజలలో అత్యధికసంఖ్యాకులకు సంతృప్తికరముగా నుండునట్లు ఇండోనీషియా సమస్యను పరిష్కరించుటకు డచ్చిప్రభుత్వం శాయశక్తులా కృషి చేయుచు అని నూతన డచ్చి ప్రధాని డా॥ డ్రెస్ నేడు డచ్చి శాసనసభలో ప్రసంగించుచూ వాగ్దానము చేసెను.

దేన మంత్రివర్గము అవలంబించబోవు విధానమును వివరించుచూ, అన్నిటికంటే, ఇండోనీషియాకే తొలి ప్రాధాన్యత యివ్వబడునని డా॥ డ్రెస్ తెలిపెను.

"తనతో సరిసమానమైన హక్కులా కొనగి ఇండోనీషియాను సర్వ స్వతంత్ర ప్రతిపత్తిగల ఫెడరేషన్‌గా నిర్మించుటకు డచ్చి ప్రభుత్వము పూనుకొన్నది. యిరవల కొలదిరోజులక్రిం రిపబ్లిక్ నేతర రాష్ట్రముల తాత్కాలిక కాంగ్రెస్ ప్రతినిధులతో జరిపిన సంభాషణలు ఫలితంగా, రిపబ్లికనేతర రాష్ట్రములతో ఒప్పందికి కుదురగలదనే నమ్మకం బలపడినది. నూతనమైన ఇండోనీషియా ఫెడరల్ తాత్కాలికప్రభుత్వస్థాపనకు, సంయుక్త ఇండోనీషియా నిర్మాణమునకు సెపర్లండ్ ఇండోనీషియా యూనియన్ ఏర్పాటుకు ఎదురుకాకుండా జాగ్రత్త వహించవలెనని కూడా హైకమాండువారు సూచించినట్లు తెలియుచున్నది. వీనిలో మూడవ విధానము నవలంబించవలెనని పార్టీ కార్యవర్గం మొన్నరాత్రి రామావేశంలో నిర్ణయించినదని మంత్రి వెంకట్రావుగారు పార్టీకి తెలియచేసినారట. తమ వ్యక్తిగతాభిప్రాయం మెట్టున్నప్పటికీ హైకమాండువారి ఉత్తరువులను పాటించుట తమ ధర్మమని తెలుపుచున్నారని చెప్పినారట.

పై మూడు విధానాలను గురించి మూడు గంటలసేపు చర్చజరిగింది. మరల రెండు విధానాలకు రెవిన్యూ మంత్రిగారు, ఆర్. వి. స్వామినాథన్ మొదలగువారు అంగీకరించలేరు. మూడవ విధానం ఆచరణలో దుర్ఘటమని కొందరు సూచించిరి.

(4వ పేజి చూడుడు)

ఆంధ్రప హాభారతము

(కనిత్రయ ప్రణీతము)
Vol 3 విరాటోద్యోగములు
ధర రు 2/4 తపా ఖర్చు ప్రత్యేకము

రాజు సాహెబు బన్నూ పాపయ్య శ్రేష్ఠిచే రచియింపబడిన గ్రంథములు

శ్రీ భగవద్గీత

మూలము పద్యానువాదము. ఆంధ్రదేశ మంతటకు సుప్రసిద్ధమైన ప్రతి ధర రు 2/-లు తపా ఖర్చు ప్రత్యేకము.

శ్రీమద్భక్త సూక్తి

Vol. I
సుప్రసిద్ధ భక్తిగ్రంథము సు తిరువాయి మొళికి పద్యానువాదము. సర్వదిక్కులనుండి అత్యంతముగా శ్లాఘింపబడుచున్న ఈభక్తిగ్రంథము మోషారు లెల్లరు పఠింపదగినది. ధర రు 4/8 తపా ఖర్చు ప్రత్యేకము.

సాయి లీల

శ్రీ సాయినాథుని చరిత్రము
ధర రు 2/- తపా ఖర్చు ప్రత్యేకము.

శ్రీకృష్ణా మెర్కంటైల్ ఏజన్సీ

టెలిఫోన్: 88033 9, గోపాలకృష్ణ రోడ్డు, త్యాగరాయనగరము, మద్రాసు. 17

రాళ్లు అమర్చిన రిస్టువాచి రు 20/8

స్విస్‌మేడ్. సరిగా పైంచూపును. ప్రతీది 3 ఏళ్ల గ్యారంటీ. గుండ్రం లేక చతురం క్రోమియంకేసు రు. 20/8 మేలిరకం రు. 25/- బల్లపరుపు ఆకారం క్రోమియంకేసు రు. 30/- రోల్డుగోల్డ (10 సం. గ్యారంటీ) రు. 55/- 15 రాళ్ల క్రోం కేసు రు. 38/- 15 రాళ్ల రోల్డుగోల్డు రు. 75/- లెక్కాంగ్యులర్, వంపుగలది లేక టాను ఆకారము క్రోమియం కేసు రు. 42/- మేలిరకం రు. 45/- రోల్డుగోల్డ (10 సం. గ్యారంటీ) రు. 60/- రోల్డుగోల్డు 15 రాళ్ల రు. 30/- అలారం పైదీసు: ధర రు. 18/-, రు. 22/- పెద్దసైజు రు. 25/- పోస్టేజి ఉచితము.
ఏరెండు కొనువారికైనా పోస్టేజి ఉచితము

H. DAVID & CO.,
Post Box No. 11424, CALCUTTA

నా సైకిలు త్రి-ఇన్-వన్ నూనె వాడినప్పటినుంచి బళ్ళు చాల వేగముగా పోవుచున్నవి.



Sole Distributors
GEOFFREY MANNERS & CO. LTD

Allenburys
అలెన్‌బరీస్
గ్లిసరిన్ మరియు కుప్పెలు
ద్రాక్షపండ్లు కలిపిన

మీగొంతుకు ఉపశమనముకలుగజేయును
ఇది అలెంబరీ వారి ఔషధము.
అలెన్ అండ్ హాన్ బరీస్ లిమిటెడ్ వారిచే ఇంగ్లండులో తయారుచేయబడినది.

నెరిసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేదవిధిత్వ. తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసుచేయబడును. తెలుపు కొంచమై యుండిన రూ 2-8-0 మధ్యరకమై యుండిన రూ 3-8-0 పూర్తిగా యుండిన రూ 5-0-0.
గమనించుడు:—ఇది పెదవులకు, కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము.

Dinraksh Aushadhalaya,
No. 214 P. o. Rajdhanavar (Hazaribagh)

పికటన్ మార్కు— దక్కపొడి

50 కాపీ ప్యాకెట్ రు. 9
గ్రాసు రు. 7
నెలకు రు 60/- నుండి రు 100/-వరకు తీసుకుని మీద కాన్వాసర్లు కావలెను
పికటన్ కార్యాలయము, 11-పీడబ్ల్యు, మద్రాసు.

నెలకు రు. 500 సంపాదించుడు

ప్రస్తుతం పిల్లల్ కావలసిన వస్తువులు కొన్ని పట్టణములలో మాత్రమే దొరుకుచున్నవి. ఎవరికీ పోటీలేదు. ఎవరికీ పోటీలేదు. ఎవరికీ పోటీలేదు

చర్మవ్యాధులు
నొప్పులు
వ్రణములు

Germex

జెర్మెక్సులో శీఘ్రముగా తగ్గును. ఇది విష నివారక మగు మానుడు తైలము. క్రిములను చంపును. జంతువులకు రోవ్వు చేరలేదు. ఎగ్జిమా, తామర, పరుపులు, గజ్జి మొదలైన వాటిని పోగొట్టును. కోతళ్ళు, గాయములు, దోమకొని పోవుట, కీటకముల కాట్లు మొదలైన వాటికి ప్రతి యింటిలోను జెర్మెక్సు వుండి తీరవలెను.

సోల్ మాన్యుఫాక్చరర్సు:
లిటిల్స్ ఓరియంటల్ బాం అండ్ ఫార్మస్యూటికల్సు, లిమిటెడ్.
L. G. 2.

నోటిసు

విశాఖపట్టణం సబార్డినేట్ జడ్జికోర్టు

సి. ఎం. ఏ. నెం. 24 ఆఫ్ 1948.

వాది: గంగాధరభట్ల సుబ్బారాయుడు.

రెస్పాండెంటు: ముప్పిడి రామమూర్తి.

పై దావా తుది విచారణకు పరిష్కారమునకు 17-8-48 తేదికి వాయిదా వేయబడినదనియు, ఆ తేదికి ప్రతివాది స్వయముగా గాని ప్లీడరు ద్వారా గాని హాజరు కానిచో, అపీలు ఎక్సుపార్టీగా తీర్పు చెప్పబడు ననియు ప్రతివాదికి యిందుమూలమున తెలియ జేయడమయినది.

గంగాధరభట్ల సుబ్బారాయుడు,
అప్పిలెంటు.

అమ్మకము

మద్రాసు ట్రిప్లికేన్ సింగరాచారివీధిలో విశాలమైన రెండు అంతస్తుల ఇల్లు వెంటనే స్వాధీనపరచుకొనుటకు అమ్మకమునకు కలదు. వివరములకు: కె. వి. కె. అయ్యర్, 6, నార్తుమాడావీధి, మైలాపూరు.

కావలెను

ఆడ వాక్సినేటర్ భాయపు ఉద్యోగమునకు రు 40-2-60 ల స్కేలులో రు 40/- జీతముమీద 30-8-1948 తేదీలోగా ఈ ఆఫీసుకు చేరులాగున అర్హత కలిగిన కానిటరీ ఇన్‌స్పెక్టర్ల (స్త్రీలు)నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

మునిసిపల్ హెల్తు ఆఫీసరు,
6-8-48. ఏలూరు.

నెరసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయ నక్కరలేదు. ఆయుర్వేద చికిత్స. తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో. డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచమైయుండిన రూ 2-8-0. మధ్యరకమైయుండిన రూ 3-8-0. పూర్తిగా యుండిన రూ 5-0-0.

గమనింపు:- ఇది మెదడుకు కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము.

Bharat Kalyan Aushadhalaya
P. O. Raniganj, (Burdwan.)

ఫౌంటెన్ కలాలతో
వ్రాయడం సులభం
ఎన్నుకోడానికి
చాలా రకాలు కలవు.
పార్కర్
వాటర్ మన్
కన్వేస్టా ఆస్ట
మెంట్ మోర్
ఎవర్ పాస్
మెపన్
ప్లాటినం
స్వాన్
మంచి రకం పీసాలు
పార్కర్ - సూపర్ క్రోం
పార్కర్ క్వింక్ - ప్రీ ఫేమస్.
కోరినవారికి వూర్తి రేటులాగు పంపబడును.

P. ORR & SONS, LTD
MADRAS

'మధ్యభారత్'లో జాగీర్‌భూమి

తిరిగి రైతులవశం

జాగీర్దార్లపై చర్యకు ప్రత్యేక ఆర్డినెన్సు

ఇందూరు, ఆగస్టు 12: జాగీర్దార్లు బలవంతముగా వశముచేసికొన్న భూమిని రైతులకు తిరిగియిచ్చివేయు ఆర్డినెన్సును మధ్యభారత యూనియన్ ప్రభుత్వమువారు త్వరలో జారీ చేయుదురని మధ్యభారత ప్రధాని పండిత లీలాధర్ జోషిగారు చెప్పిరి. ఇంతవరకు జారీర్దార్లు చలాయించుచుండిన రిజెన్యూ న్యాయ పరిపాలన, పోలీసు అధికారములను ఈ ఆర్డినెన్సు వారికి లేకుండా చేయును. యూనియనుకు మున్సరిలోకూడిన ఒక పబ్లిక్ సర్వీస్ కమిషను ఏర్పరుపబడునని ప్రధాని చెప్పెను. దీనికి మాజీ అలహాబాదు విశ్వవిద్యాలయాధ్యక్షులు డా॥ అమరనాథ్ జాగారు అధ్యక్షులుగా నుందురు.

(అ. ప్రె.)

భాషారాష్ట్ర నిర్మాణం వాయిదా వెయ్యాలి

డా॥ పి. వరదరాజులునాయుడు గారి విజ్ఞప్తి

రాసిపురం, ఆగస్టు 10: హైదరాబాదు పరిస్థితిని గురించి పరిశీలించుటకు నేడు సమావేశ పరుపబడిన బహిరంగ సభలో డా॥ పి. వరదరాజులునాయుడు గారు భాషారాష్ట్ర విభజనాందోళనను, మతాది సమస్యలను ప్రస్తుతానికి మానివేసి, ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో భారత ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అందరూ తోడ్పడ వలెనని విజ్ఞప్తిచేసిరి.

బొంబాయి ఎక్సుప్రెసు

మదరాసు బొంబాయి ఎక్సుప్రెసు రైలు ఆగస్టు 11 నుండి మదరాసులో ఉదయం 10-10 గ. విడచి, గుంటకలు రాత్రి 9-35 గ. చేరి, 10-25 గ. విడచి, రాయచూరు అర్ధరాత్రి 1-35 గ॥ బొంబాయిలో సాయంకాలం 6 గ. చేరుననియు, గుంటకలులో మీటరు గేజిబండ్లు దీనికి కలియవనియు, అధికారులు ప్రకటించుచున్నారు. బొంబాయినుండి బయలుదేరు ఎక్సుప్రెసు వేళలలో మార్పుండదు.

ఆంధ్ర వాణిజ్య సంఘం

వార్షిక సమావేశము

మదరాసు, ఆగస్టు 13: ఆంధ్ర వాణిజ్య సంఘ వార్షిక సమావేశము నిన్న సాయంకాలం ఎస్. రామరావుగారి అధ్యక్షతను సమావేశమయ్యెను. అధ్యక్షులు తొలుదొల్త హైదరాబాదు పరిస్థితులనుగూర్చి తెల్పుచు, సరిహద్దులందు రజాకారుల దోపిడీలవల్ల ప్రజలలో భయం ఎక్కువయిందని, వ్యాపారస్తులనేకులు నిజాం రాజ్యంనుండి మన జిల్లాలకు వచ్చేస్తూ చాలా యిబ్బందులు పాలగుచున్నారనియు, సహింపరాని పరిస్థితు లేర్పడుచున్నవనియు, ప్రభుత్వంవారు తగు శ్రద్ధ తీసుకోవాలనియు సూచించిరి. "కేంద్ర ప్రభుత్వంవారు ఇండస్ట్రియలు కార్పొరేషను స్థాపించి ప్రయివేటు వ్యాపారస్తులకు తోడ్పడుట ముదావహముగ నుందనిరి.

కార్యదర్శి టి. వి. ఎతిరాజులు చెట్టిగారు వార్షిక నివేదిక చదివిరి. ఆమోదించబడెను.

నూతన అధ్యక్షులు గుంటూరు నరసింహారావుగారు తనను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు కృతజ్ఞత తెల్పుచు, ఆంధ్రదేశంలో పరిశ్రమలు తక్కువగా నున్నవనియు, ఆంధ్రరాష్ట్రం ఏర్పడినచో 12000 మంది నిరుద్యోగ కోటాగల వనియు, తమిళనాడుకి 100 తోలు లభించినవనియు, రాజమండ్రి చేరువ బొగ్గుగనులున్నాయి కనుక అనేక పరిశ్రమలు ఆంధ్రదేశంలో స్థాపించ వలెననియు, మదరాసు ప్రభుర్వంవారు తగు ప్రోత్సాహం ఒసంగ వలెననియు చెప్పిరి.

పత్రికలు తిరిగి కంట్రోలు చేస్తున్నారు కనుక, సహకారసంఘము లేకాక యితర ప్రాతవ్యాపారస్తులకు గూడ సరకు యిచ్చి ప్రజలకు విరివిగా అందేటట్లు చూడాలయు సూచించిరి. హైదరాబాదు కొందిశీకులకు పాకిస్తాను కొందిశీకులకు యిచ్చిన సౌకర్యాలన్ని యివ్వాలనిరి. ఆంధ్రదేశ ఆర్థికాభివృద్ధికై రామపాదసాగరం, తుంగభద్ర ప్రాజక్టులను అతివడిగా కొనసాగించాలని సూచించిరి. సుందరరావునాయుడుగారు కూడ ప్రసంగించిన పిమ్మట యీ దిగువ కార్యవర్గం ఎన్నుకొనబడిరి.

అధ్యక్షులు: గుంటూరు నరసింహారావుగారు, ఉపాధ్యక్షులు టి. సుందరరావు నాయుడుగారు, ఎన్. రామారావుగారు వి. వేణుగోపాలుగార్లు. కార్యదర్శి టి. వి. ఎతిరాజులు చెట్టిగారు.

హైద్రాబాదుకు రైళ్లలో రహస్యంగా ఇండియన్ నాణెములు సప్లయి

మనప్రాంతానికి వచ్చేరైళ్లను నిలిపివేయడానికి నైజాం ప్రభుత్వాలోచన

కర్నూలు, ఆగస్టు 12: నిజాం సంస్థాన రైల్వేసికందరాబాదు- ద్రోణాచలం శాఖలలో కర్నూలునుండి ద్రోణాచలంవరకూ మన ప్రాంతమని తెలిపినదే. ఈ ప్రాంతమందలి స్టేషనులలో రోజువారీ టికెట్లు అమ్మకపు సామ్రాజ్య, మన నాణెములలో, సికందరాబాదునందలి ఆ రైల్వే ప్రధాన కార్యాలయమునకు పంపడమగుచున్నదని, ఇది రిజర్వుబాంకు తాఖీదుకు విరుద్ధమని స్థానికాధికారులు చెన్నరాష్ట్ర ప్రభుత్వమునకు తెలియచేసినట్లు తెలిసినది. ఆ విషయమై ప్రభుత్వ ఉత్తరువుల కెదురుచూచుచున్నారు.

నిజాం సంస్థాన రైల్వేవారు, మన ప్రాంతమందున్న తమ శాఖలయందలి స్టేషనులకు సికందరాబాదునందలి సెంట్రల్ కంట్రోలునుండి టెలిఫోను తీగెలను లెగకొట్టివేయబోవుచున్నారని, ఈ స్టేషనులకు రైళ్ళరాకపోకలు నిలిపివేయుటకు తీసికొనుచున్న చర్యలలో ఇది మొదటిదని కూడ నమ్మకముగ తెలియవచ్చినది. ఈ స్టేషనులకు సంబంధించిన సిబ్బంది ఎంత వున్నదోకూడ త్వరత్వరగా లెక్కతేల్చుకొనుచున్నట్లు తెలిసినది.

ఎల్సింగి సింధ్రీలలో భారతసేనలు

రజాకార్ల ఆందోళన

షోలాపూర్, ఆగస్టు 12: ఇకడియా సైనికులు హైదరాబాద్ సంస్థానంలోని ఎల్సింగి, సింధ్రీ, నానజ్ గ్రామాలను ఆక్రమించుకొనుటతో ఉస్లే గ్రామంలో బలమైన స్థావరం ఏర్పాటు చేసుకొన్న రజాకార్లు ఆందోళనచెంది హైదరాబాద్‌కు పారిపోయినారని తెలియుచున్నది. నుల్బర్గాలోని కొన్ని ధనిక ముస్లిం కుటుంబములు కూడ హైదరాబాద్‌కు తరలిపోయినవని తెలియుచున్నది. ఇండియా ప్రభుత్వం తక్షణచర్యలు తీసుకోవలెనని సంస్థాన ప్రజలు వాంఛించుచున్నారు. బీదర్ జిల్లానుండి బయటి ప్రాంతాలకు పారిపోయివచ్చిన కొందిశీకుల ఆస్తులను నిజాం అధికార్లు స్వాధీనం చేసుకొని వేలంవేసి రజాకార్లకు అమ్మివేయుచున్నారు.

నిజాంప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 12: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు ఇండియా పార్లమెంటులో ప్రసంగించుచు, యుద్ధ పరికరముల విషయంలో మాత్రమే హైదరాబాద్ పై దిగ్బంధనం అమలు జరుపబడుచున్నదని చేసిన ప్రకటన సత్యవిరుద్ధమైనదని నిజాం ప్రభుత్వము ఒక ప్రకటన చేసెను. మందులు మొదలైన అన్ని విషయములలో కూడ దిగ్బంధము అమలు జరుపబడుచున్నదని నిజాంప్రకటనలో తెలియజేసెను.

ఆంధ్రహరిజన సంఘం

స్వాతంత్ర్యదినోత్సవము నాడు మధ్యాహ్నం 3గంటలకు ఆంధ్రహరిజన సంఘంలో రెవెన్యూమంత్రి శ్రీ కళాసింగంగారావు గారు జాతీయ పతాక ప్రతిష్ఠ, చేయగలరు. మధ్యాహ్నం 12గంటలకు పేదజనులకు అన్నదానం; సాయంకాలం బహిరంగ సభ ఏర్పాటు చేయబడినవి.

కర్నూలు, ఆగస్టు 11: నిజాం రైల్వేవారు సికందరాబాదు-ద్రోణాచలం శాఖలో ఏకమీదటి తమ రైళ్ళను అలంపూరు రోడ్డువరకే నడుపక తలపెట్టినట్లు వెల్లడిచేసుచున్నది. అనగా కర్నూలు ద్రోణాచలం మధ్య నిజాం రైళ్ళు నడువవన్నమాట. ఇందుకు తొలిచర్యగా నేడు నిజాం రైల్వే ఎలక్ట్రికల్ డిపార్టుమెంటువారు ద్రోణాచలం కర్నూలు మధ్యగల భోగాలు, బెల్దర్తి, మూపాడు స్టేషనుల నుండి సికందరాబాదుకు గల టెలిఫోను తీగలను లెగగొట్టివేసిరి. (కర్నూలు స్టేషనులోని జిల్లాకు ఇన్‌స్పెక్టు మెంటునుకూడ డిస్‌కనెక్టు చేసిరి.) పైనచెప్పిన మూడు స్టేషనులు తాలూకు టెలిఫోను పరికరములను బాటరీ పెట్లలను, కర్నూలుస్టేషను తాలూకు బ్లాకు ఇన్‌స్పెక్టు మెంటును రైల్వే అధికారులు నేడుదయం హైదరాబాదుపోయే గుడ్సుబండిలో వేసుకుపోవు చుండగా, స్టేషనులో నియమితులైన ప్రత్యేకపోలీసువారు తెలుసుకొని అవసరవస్తువుల రవాణాకంట్రోలు ఉత్తరువు ననుసరించి వాటిని స్వాధీనము చేసికొనిరి.

కర్నూలు ద్రోణాచలం మధ్యగల స్టేషనులకు వెండిన గాంగ్‌మెనులు ఎంతమందో తెలుపవలసినదని నిజాం రైల్వేప్రధాన కార్యాలయంనుండి కబురు వచ్చినట్లుకూడ తెలిసినది.

సైప్రస్ రాజ్యాంగం

సలహా సభ రద్దు: బ్రిటిష్ గవర్నర్ ప్రకటన

నికోసియా, (సైప్రస్) ఆగస్టు 12: బ్రిటిష్ ఆధిపత్యంక్రింద ఉన్న సైప్రస్ దీవికిగాను నూతన రాజ్యాంగపు ముసాయిదా నొకదానిని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించినది కాని దీనికి సైప్రస్ సలహా సభలోని 7గురు గ్రీకు సభ్యులు నిరాకరించుటచేత బ్రిటిష్ గవర్నర్ విన్స్టన్ ప్రభువు సలహా సభను రద్దుచేసి వేసెను.

రాజ్యాంగపు ముసాయిదా నుపసంహరించుకొనబోవుట లేదని, సైప్రస్ దీవికి తక్షణ స్వాతంత్ర్య మిచ్చుటగాని, గ్రీసుతో కలుపుటగాని జరుగ నేరదనీ, అసలు గ్రీసుతో సంప్రదింపులే జరుగనేరవనీ గవర్నర్ ప్రకటించెను.

ఉత్తరమలయాలో దౌర్జన్యవాదుల కార్యాలయం

కౌలాలంపూర్, ఆగస్టు 12: ఉత్తర మలయాలో దౌర్జన్యవాదుల తాలూకు ప్రధాన కార్యాలయములు రాయల్ విమానములు బాంబులతోటి రాకెట్లతో దాడి చేసి దానిని ధ్వంసము చేసినవి.

పులాయ్ గ్రామంలో తిరుగుబాటుదార్లకు నాయకుడుగానున్న టాంగ్ కింగ్ సైయన్ అనే అతనిని, బ్రిటిష్ సైన్యములు పట్టుకొనినవని ప్రకటించబడిన వెంటనే, దౌర్జన్యవాదుల కార్యాలయంపై రాయల్ విమానములు యీ దాడి చేసినది.

మలయాను జపాను ఆక్రమించిన కాలంలో, జపానీయులపై పోరాటంలో టాంగ్ కింగ్ సాహసమునకు మెచ్చి బ్రిటిష్‌వారు బ్రిటిష్ ఎంపైర్ పతకమును ఆయనకు బహూకరించిరి. టాంగ్ కింగ్ ప్రస్తుతం తిరుగుబాటుదార్లకు నాయకుడుగా నున్నాడు. ఈయనను పట్టుకొనుట బ్రిటిష్ సేనలు సాధించిన విజయములలో ఒకటని అనుకొనుచున్నారు.

గ్యూ, మూసాగ్ లనుండి బ్రిటిష్ సేనలు దౌర్జన్యవాదులను తరిమివేయుటవల్ల పులాయ్‌పై జయప్రదంగా దాడిచేయుటవల్ల, మలయాలో కమ్యూనిస్టు రిపబ్లిక్ యత్నం విచ్ఛిన్నమైనట్లేనని బ్రిటిష్ సేనాని మేజర్ జనరల్ బూచర్ అనెను.

స్టెన్ తుపాకులతోటి కివాల్వర్లతోటి సాయుధులైన నల్గురు చైనావారు ఆస్ట్రేలియన్ సినాకేడుని ఇంజనీరు హత్యచేసి, అతని అనుచరుని నొకని గాయపరచిరి.

పోర్ట్‌నగర్ ప్రతినిధి యోగ్యతాపత్ర సమర్పణ

న్యూఢిల్లీ, ఆగస్టు12: పోర్ట్‌నగరంనుండి భారతదేశమునకు రాయబారిగా వచ్చిన ఆర్చిబిషప్ లియొకియర్‌కెల్స్ నేటిమధ్యాహ్నం తన యోగ్యతాపత్రములను భారత గవర్నర్-జనరల్‌కు సమర్పించెను. ఇండియావంటి అతి ప్రాచీన కీర్తిగల దేశంతో ముఖ్యంగా, ప్రజాస్వామిక స్వేచ్ఛను ప్రసాదించెడి రాజ్యాంగమును కలిగిన ఇండియాతో సహకరించుట పోర్ట్‌నగరముకెంతో ముదావహమనీ, ఉభయుల స్నేహం భారత కాథలిక్కులకేగాక ప్రపంచంలోని కాథలిక్కుల కందరికీ ప్రాముఖ్యమైనదనీ లియొకియర్‌కెల్స్ నేటి మధ్యాహ్నం ప్రకటించెను.

డా॥ చరియనుగారు

మదరాసు మెడికలు కాలేజి ప్రిన్సిపాలుగ నుండి విరమించిన డా॥ పి. వి. చరియనుగారి చిత్రపటమును మెడికల్ కాలేజీలో డా॥ ఎ. దినకరరావుగారు గురువారం సాయంకాలం తెరచిరి. అధ్యక్షత వహించిన మంత్రి ఎ.బి. షెట్టిగారు చెరియనుగారి గుణగణములను కొనియాడిరి.

చెట్టునాటు కార్యక్రమం

ఇండియా ఆహారశాఖ మంత్రి జయరాందాస్ దౌలతరాంగారి విన్నపం ప్రకారం ఆగస్టు 15 వ తేదీనుండి ఒక వారం వరకు చెట్లునాటే కార్యక్రమం చున్నరాష్ట్రంలో వివిధ చోట్ల చేయవచ్చునని యు, విత్తనాలు మొలకలు యిమ్మని ప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

కార్పొరేషన్ స్పెషలు ఇంజనీరుగ నుండిన టి. ఆర్. శ్రీనివాసాచారిగారి భాయాపటమును సి. పుల్లారెడ్డిగారు సెనేటు భవనములందు గురువారంనాడు తెరచిరి.

మన్య ప్రాంతాలందు ఉపాధ్యాయుల గ్రాంటు రేట్లు యీవారం గజెటులో ప్రకటింపబడింది.

రాయిలండ్ ఎలెక్ట్రిక్ మోటార్స్



రాయిలండ్ వారు ప్రపంచంలో శ్రేష్ఠమైన మోటార్లను మీకు అమ్మజూపుతున్నారు.

* స్క్విరెల్-కేజ్, స్లిప్‌రింగ్.
* ఉష్ణదేశాలకు పూర్తిగా సరిపడి ఉండేటట్లు తయారుచేయబడినవి.
* ఉష్ణాధిక్యత లేకుండా తిరుగునవి.
* ఇండియాదేశపు ఎలెక్ట్రికల్ పరిస్థితులకు అనుగుణంగా తయారుచేయబడినవి.

సిద్ధముగానుండు స్టాకునుంచిగాని, త్వరితంగా ఓడలలోని ఎనుమతినుంచిగాని దొరుకును.

సేవలోనే విజయము

లార్సెన్ అండ్ టూబ్రో లి
బొంబాయి కలకత్తా మదరాస్
పో.బా. 278 పో.బా. 619 పో.బా. 29

THE RAINBOW
పిల్లలకు ఇంగ్లీషు మాసపత్రిక. వినోదకరమైన రాజూసులు, విజ్ఞానప్రదమైన వ్యాసములు పెద్దలకూడ — వర్తమాన విశేషములు. కాపీ 4 అణాలు. సాలుసరి చందా రు.3/-లు మొదటి యిస్యూ 1-9-48.
ఏజన్సీకి చందాలకు వ్రాయుడు.
Manager, 306. MintSt, Madras.1

రాళ్లు అమర్చిన లేడీస్ వాచీలు



అన్ని వాచీలు స్విస్‌మేడ్, పరిగా పైంచూపును గట్టిమెషినరి. నున్నికగల ఫాన్సీ డిజైను ప్రతీది 5 ఏళ్ళు గ్యారంటీ క్రోమియంకేస్ రు. 17/0/- మేలిరకం రు. 19/8 లేడీస్ సైజు రు 27/- రోల్డ్‌గోల్డు రు 30/- ప్లాట్‌షేపు 4 రాళ్ళు నేలరకము రు 24/- శ్రేష్ఠమైన 15 రాళ్ళు రు 36/- రెజ్గ్యులర్ బైట్ క్రోమియం కేస్ 5 రాళ్ళు రు. 32/- 7 రాళ్ళు రు 39/- రోల్డ్ గోల్డ్ 10 ఏళ్ళు గ్యారంటీ. 6 రాళ్ళు రు. 60/- మేలు రకం రు.55/- 15 రాళ్ళు రోల్డు గోల్డు రు. 80/- పోస్టేజి 14 అణాలు. ఒకేసారి 2 గడియారాలకు 1 యు, ఎస్. ఏ. పోస్టేజి కలదు. ఉచితము.
JUBILEE WATCH CO. (a. 25)
Post Box No. 12213. Calcutta (5)

CATARACT
Try Dogor's "EYE-CURE" (Regd) guaranteed, Specific for CATARACT and all other eye-troubles. No risk, Thousands cured without operation. Safe sure world wide reputed and tested. Success guaranteed, Particulars free Price Rs. 3 Postage As 10. Please Correspond in English.
KAMALA WORKS, (A. P.)
Panchbeela, Beng.



ఇండియాలో సోల్ ఏజెంట్లు:
స్కాట్ అండ్ వెస్టార్ లిమిటెడ్,
11, బ్రిటిష్ ఇండియన్ స్ట్రీట్, కలకత్తా.

బవిష్టవీ కారణంచేత 4.5 నెలలనుండి గానీ ఆగిపోయినప్పటికీ, "రాజా పవర్‌తక్" మందువాడితే, వెంటనే సులభంగా, ప్రారంభమౌతుంది. నిరపాయమైనది. ఇది రు. 2-8-0 పోస్టేజి అ. 12 లు.
Calcutta Ayurved Pharmacy, (A)
163-1, Garnwallis St., CALCUTTA-6.

పురోభివృద్ధిని చూపు గొప్ప సంగీతప యుచిత్రం
రాజకమల్ వారి
మత్స్యాలా ఫైర్
"రామజోషి"
హంస మన్‌మోహన్ కృష్ణ నటించినది...

త్వరలో దిగువచోట్ల విడుదల:
ప్రభాత్ బెంగుళూరు. | సరస్వతి బెజవాడ.
రాజ్ కమల్ మైసూరు. | గెయిటి తిరుచ్చి.



MACHINES AND CRAFTS LTD.
4-C, GARSTIN PLACE, CALCUTTA-1.
శ్రీ కె. గోపాల్, రిప్రజెంటిటివ్,
నేషనల్ ప్రెస్ బిల్డింగ్సు. కన్నూరు. ఎన్. జి.

భవిష్యద్వాణి
నీ విషయమై 1948 సం॥లో ఏమి జరుగబోవును?
నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ నీ సరియైన చర్య గురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని నీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ నీవు వ్రాయు తేదీ వేళ విపరముతున్నూ నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుము.
జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితీ మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగును, నీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్వ్యయలాభము, మొదలగువానిని గురించి సవ్యముగా మానవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి.పి.గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేదైన ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుదుచేయడమగును. వివరములు మా పూర్తిపైని పంపబడును. మేము పంపిన భోగట్టా నీకు తృప్తిగానుండని యెడల, పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు.
పండిట్ దేవదత్ శాస్త్రి, రాజజ్యోతిషి,
(ఎ. బి. ఎం.) కర్తర్‌పూర్ (ఇ. పి.)
Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI,
(A. B. M.) KARTARPUR (E. P.)



శ్రీమద్భగవద్గీత (తెలుగు)
(వ్యాఖ్యాత: శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు)
చతుర్థముద్రణము: వెల రూ. 4-0-0
(స్టాకింగు, పోస్టేజి రూ. 0—9—0)
సంస్కృతమూలము. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకా తాత్పర్యవివేచనార్థ విపరదముతో గల 400 పుటల గ్రంథము. గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది. అద్దరు లైందు.
మేనేజరు, ఆంధ్రగ్రంథమాల
7, తంబుచెట్టి వీధి — జి. టి. మదరాసు.

గంటల పంచాంగం

సర్వధారి సం॥ శ్రావణ శు॥ దశమి
1948 సం॥ ఆగస్టు 14 శనివారం
శ॥ దశమి ప 1-47 త్యే సా 5-2 వర్జ్యం రా 1-40 ల.3-24 కు.
శు ఏకాదశి ఆగస్టు 15 ఆదివారం
ఆ॥ ఏకాదశి ప 3 0 మూల సా 6-56 వర్జ్యం సా 5-13 ల 6-56 కు.

ఆంధ్రపత్రిక
సర్వధారి సం॥ శ్రావణ శు॥ దశమి శనివారం

అర్ధరహిత సూచనలు

భాషా ప్రయుక్త రాష్ట్రనిర్మాణమునకు విముఖులైన వారిలో ఒకటి రెండు రకములవారున్నారు. అసలు ఈ సిద్ధాంత ఆచరణయే దేశమునకు శ్రేయస్కరము కాదనువారిది ఒకతెగ. ప్రస్తుతము సమయము కాదనువారిది రెండవ తెగ. మొదటితెగవారి వాదమునకు పలుకుబడి ఎప్పుడో క్షీణించి హరించి పోయినది. వారి మూలమున ఈ సిద్ధాంత ఆచరణకు ప్రమాదము వచ్చునని భయము లేదు. ఇక పోగా భాషారాష్ట్ర సిద్ధాంత ఉపాసకులమని, ఇపుడు దానికి అదను కాదనువారి ప్రచారమే ప్రమాద భూయిష్టమైనది. ప్రధాని పండిత నెహ్రూ రాష్ట్రతత్వము పెరిగిపోవుచున్నదని, దానిని ఖండించిన ఆయన ప్రస్తుతము భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణమునకు ప్రతికూలుడని చెప్పుటకు వీలులేదు. ఆయన ఖండన ప్రస్తుతము కొన్ని రాష్ట్రములు చూపుచున్న సంకుచిత తత్వమును మాత్రమే గర్హించెనని చెప్పవలసి యున్నది. వాస్తవమునకు భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణమునకు ప్రస్తుతము సమయము కాదని, అందుకు ఉదాత్త కారణములు తెలుపువారందరు సంకుచిత రాష్ట్ర తత్వమునకు లోబడినవారని చెప్పవలసి యున్నది.

ప్రస్తుత దేశపరిస్థితి భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణమునకు అదనుకాదనుట వారికి ఒక రాజకీయ సంస్కృతిగా తయారైనది. ఆ సిద్ధాంతములకు అనుకూలురైన వారికి దేశభక్తి లోపమైనదని సూచాయగ సూచించుటకు సంకోచింపరు. అంతేగాని, ప్రస్తుత దేశ సమస్యలు భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణమునకు ఏవిధముగ ప్రతికూలమో తెలుపరు. మొన్న తమిళనాడు కామరాజ నాడారుగారు ఒక వైద్యశాలను తెరచుచూ మద్రాసు రాష్ట్రమును, భాషా రాష్ట్రముగ విభజించు ప్రయత్నమును పదసంవత్సరములకు వాయిదా వేయవలెననిరి. దక్షిణ భారతము విభజన తత్వ పిడికిలిలో పడినదనిరి. అంతటితో ఊరుకొనక "తమిళులు ఈ విభజన తత్వమునకు బాధ్యులు కారు. వారు చాల సహనము కలవారు. తమిళనాడులో మత సంఘర్షణలు లేకపోవుటే దానికి నిదర్శనము", అనిరి. రాష్ట్రవిభజనపై సంఘములు వాయిదా వేయుమనక కేవలము తమిళుల సుగుణములను పొగడి, వారి నాడులో మతసంఘర్షణలు లేవని గర్వించిన దాని కెవరు అభ్యంతరము చెప్పరు. కాని ఈ మూడింటిని ముడిపెట్టి చెప్పుటలో శ్రీ నాడారుగారు ఇతరులకు అన్యాయము చేయుచున్నారని చెప్పవలసి యున్నది. అంతే కాదు. తమిళనాడులో మతసంఘర్షణలు లేవని, దక్షిణ దేశము విభజనతత్వ పిడికిలికి లోనైనదని అందుకు తమిళులు బాధ్యులు కాదనుటలో భాషారాష్ట్ర విభజనను కోరువారికి అమిత అన్యాయమును చేయుచున్నారనవలసియున్నది. విభజన తత్వము మతసంఘర్షణలు పాకిస్థాన్ నిర్మాణములో సంబంధించినవి. భాషా ప్రయుక్తరాష్ట్ర నిర్మాణ వాంఛను విభజన తత్వమనుట న్యాయము కాదు. ఇంకా అలాంటి తత్వము తమిళనాడులోనే బయలుదేరి ప్రచారమగుచున్నది. ద్రవిడస్థాన్ సామాన్య రాష్ట్రముగాక స్వతంత్ర రాజ్యస్థాపన ఉద్యమము. దీనికి తోడుగ మరి ఏ ఇతర రాష్ట్రములో లేని హిందీ ప్రతికూల ఉద్యమము తమిళనాడులోఉన్నది. అక్కడి విభజన తత్వమునకు ఈ రెంటికన్న నిదర్శనములు అనవసరము. భారతప్రధాని గర్హించినది ఈ రాష్ట్రతత్వమునేగాని, భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణమును కాదు. ఒకవేళ అయినప్పటికీ కారకులు తమిళనాడులోని ఉద్యమమే అనవలసి యున్నది. మద్రాసు రాష్ట్రమును భాషా ప్రయుక్త రాష్ట్రములుగ నిర్మించుటకు త్వరలో చర్య తీసికొనవలసినదని రాజ్యాంగ పరిషత్తుకు, భారత ప్రభుత్వమునకు సిఫారసు చేయుచు రాష్ట్ర శాసనసభలు రెండు పర్యాయములు ఆమోదించినవి. శ్రీ నాడారుగారు శాసనసభా సభ్యులు!

భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణమును ఆమోదించి, ఆ సూత్రమునుసరించి కాంగ్రెసుసంస్థ పని చేయుచున్ననూ, ప్రస్తుత దేశ అస్థిర పరిస్థితిలో రాష్ట్ర పరిపాలనా విధానమునందు ఆ సూత్రమును అనుష్ఠించినగాని మామూలుపరిస్థితులు ఏర్పడు లోపుర ఇపుడున్న రాష్ట్ర సరిహద్దులను మార్చినగాని, తీవ్రమైన వివాదములకు ఉద్రేక భావములకు కారణమై విషాద ఫలితములకు దారితీయగలదని గుజరాత్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మొన్న ప్రకటించెను. తాను చిత్రించిన ఈ ప్రమాదములు ఎందుకు రాగలవో వివరించి చెప్పలేదు. బొంబాయి నగరము మహారాష్ట్రములో చేరవలెనను వాదమును ఈయన హేళన చేసెను. అదే ప్రస్తుత భాషా రాష్ట్ర నిర్మాణము ఎడ పిరివైముఖ్యమునకుగల కారణమేమో? బొంబాయిని ఏ రాష్ట్రములో చేర్చవలె ననునదికూడ వారు చెప్పలేదు. లేక విడిగ ఒక రాష్ట్రముగ నుండవలెననునదీ చెప్పలేదు. "ప్రస్తుత"ము అనుటలోకూడ వారి భావము సుస్పష్టముకావలసియున్నది. రాజ్యాంగపరిషత్తు కార్యక్రమమునుబట్టి భాషారాష్ట్రముల నిర్మాణము నూతన రాజ్యాంగముక్రిందగాని నేడో రేపోనని కాదు. దేశ పరిస్థితి నూతన రాజ్యాంగమును అమలు జరుపుటకు తగినట్లుగా నున్నపుడు నూతన రాష్ట్ర నిర్మాణమునకు తగినదిగా నుండకపోదు. దానిని కాదనుటలో అర్థము శూన్యము. కాబట్టి భాషారాష్ట్ర నిర్మాణయత్నమును దేశపరిస్థితి ననుసరించి వాయిదా వేయవలెనను వారందరికి, అంతర్యములో దేశపరిస్థితికాక మరొక కారణముండవలెను. సరిహద్దుల విషయమున తగాయిదాలు రావచ్చునను వాదమునకూడ పటుత్వము లేదు. అందువలన వాయిదా వేయవలెననుట అసలు సమస్యను వదలివేసి గెత్తుటనవలసియున్నది. సరిహద్దుల విషయమున ఒప్పందము రాకపోయిన మధ్యవర్తిత్వ నిర్ణయమున్నది కదా? ఏమైనప్పటికి పంజాబు, బెంగాలు విభజన సరిహద్దుల విషయమున వచ్చినట్లు పోరాటములు రాగలవనుకొనుట, ఊహాభూయిష్టమైన భయమే గాక ఆత్మగౌరవమునకు కూడ భంగకరము.

హైదరాబాద్ వ్యవహారము ముగియువరకు భాషారాష్ట్రనిర్మాణము కూడదని కొందరి అభిప్రాయము. అయితే వీరుకూడ అసలు సంగతిని మరచుచున్నారు. భాషారాష్ట్రములు ఏర్పడనది నూతన రాజ్యాంగముక్రింద నని వీరునూ గమనింపవలెను. అదీకాక హైదరాబాద్ వ్యవహారము ఇప్పుడున్నట్లు పరిష్కారము కాక ఎంతకాలము సాగును! అది కొద్దికాలములోనే తేలిపోవలసి యున్నది. అయినా నూతన రాజ్యాంగము అమలుజరుపుటకు అడ్డురాకపోయిన రాష్ట్రముల నిర్మాణమునకు అడ్డు రానవసరము లేదు. దేశ పరిస్థితి మొదటిదానికి తగినట్లుగ నుండిన రెండవదానికి తగినట్లుగనే యుండగలదు. కాబట్టి భాషారాష్ట్రముల నిర్మాణము వాయిదావేయుమను సూచన, దానినమర్థనకు తెలుపు వాదములు అర్థరహితము లనవలసి యున్నది.

గోవాజైళ్లలో డిటెన్యూల దుస్థితి

ఒకకర్షక నాయకుని దుర్మరణం

బొంబాయి, ఆగస్టు 12: జులై 19 వ తేదీనుంచి గోవాజైలులో నిరశనవ్రతం సాగించుచున్న రాగిణికామత్ కర్షక నాయకుడు పంజక్ జనరల్ హాస్పిటలులో మరణించినట్లు తెలియవచ్చినది.

గోవాజైళ్లలో ప్రస్తుతం నిరశనదీక్ష సాగించుచున్న డిటెన్యూల పరిస్థితి ప్రమాదకరముగా నున్నట్లు వార్తలు వచ్చుచున్నవి.

పాకిస్తానుకు ఢిల్లీ కావాలి

ఇండోపాకిస్తాను ఇస్లాంలీగు ప్రచారము

ఢిల్లీ, ఆగస్టు 12: నేడు ఇండియా పార్లమెంటు సభలో హెచ్.వి. కామత్ గారడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రధాని పండిత నెహ్రూగారిట్లు చెప్పిరి.

ఢిల్లీ పరగణాయున్నూ, అజ్మీరు, సంయుక్త పరగణాలు, వీహారురాష్ట్రము బొంబాయి నగరము వీరాలు వగైరాలు పాకిస్తానులో చేరునట్లుగా ప్రయత్నించవలెనని ఇండో పాకిస్తాన్ ఇస్లాంలీగు ప్రచారము చేయుచున్నదనియు దాని కార్యాలయము లాహోరులో ఫెరోజుపూరు రోడ్డునందు ఏర్పాటు చేయబడెననియు భారత ప్రభుత్వమునకు తెలియును పైజెప్పిన ఇస్లాంలీగు ప్రచురించిన కరపత్రములనున్నూ సభ్యులను చేర్చుటకొరకైన దరఖాస్తు ఫారములనున్నూ భారతప్రభుత్వము చూచినది. ఇట్టి ఇస్లాంలీగుయొక్క ప్రచారమును నిరోధించవలసినదిగా పాకీస్తాను ప్రభుత్వమునకు అచటి ఇండియా హైకమీషనుద్వారా తెలియజేయబడెను. 1948 ఏప్రేలు మాసములో కలకత్తా నగరమందు ఇండియా ప్రభుత్వము పాకిస్తాను ప్రభుత్వములకిలిసి వ్రాసికొన్న ఒడంబడిక షరతులప్రకారముగా అట్టి ప్రచారమును పాకిస్తాను ప్రభుత్వము ఒప్పుకొనియ్యకూడదని తెలియజేసితిమి. అటువంటి ప్రచారమీద్వైనను భారతదేశములో జరిగినయెడల భారతప్రభుత్వముకూడా తగినచర్య జరుపదలంచియున్నది.

తొండమండలం హైస్కూలులో తెలుగు బోధన సౌకర్యాలు

చెన్నపట్నం, ఆగస్టు 13: ఒకవిద్యార్థి తండ్రి, తన కుమారుడు రెండవ భాషగా తెలుగు చదువుకొనునని, అందుకు తగుసౌకర్యములు కలుగజేయవలసిందని, తొండమండలం హైస్కూలు ప్రధానోపాధ్యాయులను కోరుచూ జాబువ్రాసెను. ఈవిషయమునుగురించి తనకు స్వయంగావచ్చి సంప్రదించవలసిందని ప్రధానోపాధ్యాయుడు ఆ విద్యార్థితండ్రికి జాబువ్రాసెనని తెలియుచున్నది.

జమీందారీ రద్దుబిల్లు

(1-వ పేజి తరువాయి)

భూమి చెక్క చెక్కలై పోగలదనీ ధాన్యోత్పత్తికి భంగకలుగునని కొందరు, ఈనాము భూములను సగం సగం చొ॥ పంచినచో రైతులు ఇష్టపడరని కొందరు న్యాయస్థానములలో కేసులు అధికమైపోవునని కొందరు వాదించిరి.

మూడింటిలో ఏవిధానమునుగురించి సభ్యులమధ్య సమాధానము కుదరకపోయినప్పటికి హైకమాండు ఉత్తరువులను పాటించకతప్పదనే అందరూ అంగీకరించిరి.

కాని క్రిందటిపర్యాయం ఢిల్లీలో సమాలోచనలు జరిగినప్పుడు రైతుల తరఫు వాదమును పార్లమెంటరీ బోర్డువారు వినలేదనీ ప్రభుత్వవాదమును, ఈనాందార్ల ప్రతినిధుల వాదమును మాత్రమె విని ఈ ఉత్తరువుల నిచ్చినారనీ కొందరు చెప్పిరి. అందువల్ల తెరిగి తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు పార్లమెంటరీ బోర్డువారికి పట్టుకు వెళ్లి కిసాన్ల తరఫు వాదమును చెప్పవలెనని శ్రీ కామరాజనాడార్ సూచించిరి. రైతుల తరఫు వాదములు వినకుండా హైకమాండ్ ఉత్తరువులనిచ్చి సారన్న మాట వాస్తవంకాదనీ, ఆరంభంలో బోర్డువారు ఉభయపక్షవాదములను, ప్రభుత్వవాదమును వినిన తర్వాతనే కొన్ని సూచనలను చేసినారనీ, వీనిని రెవిన్యూ మంత్రిగారు బిల్లులో అమలుజరుపకపోయిన ందు పల్లతిరిగి డిల్లీ వెళ్లవలసివచ్చినదనీ, దానిపై హైకమాండువారు తమ మొదటి సూచనలనే ఆచరణలో పెట్టుటకు వీలుకలిగిన మూడు విధానములను సూచించి నారనీ భావ్యం, కరంత్ గార్లు వాదించిరి. తిరిగి ఇప్పుడు హైకమాండువద్దకు వెళ్లినచో వారి సూచనలను నిరాకరించినట్లుగ నవనీ, యితరులు హైకమాండువద్ద ఇదివరలో చేసినవాదమునే సమర్థించుటకు తిరిగి రాష్ట్రకాంగ్రెసువారు డిల్లీ వెళ్లడంలో అర్థంలేదనీ కొందరు చెప్పిరి. అట్లయినచో రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులు పార్లమెంటరీబోర్డుకు కాక కాంగ్రెస్ కార్యవర్గమునకు అప్పీలు చేయవలెనని నాడార్ గారు చెప్పిరి.

ఇదంతయూ ఉత్తరువులను నిరాకరించినట్లగునని, మూడు విధానములలో ఏకో ఒకటి అంగీకరించుట ధర్మమనీ సర్దార్ వేదరత్నంపిళ్లై మొదలగువారు చెప్పిరి.

ఒక కమిటీని నియమించి ఈ మూడు విధానములు ఆచరణలోపెట్టుట ఎట్టి దుర్ఘటకార్యమో నిర్ణయించుటకు ఒక నివేదికను తయారుచేసి అఖిలభారత కాంగ్రెస్ కార్యవర్గమునకు పంపవలెనని నాడార్ గారు సూచించిరి. దీనికి బోర్డువారంగీకరించరనీ, ఏదైన ఒక పరిష్కారమార్గమును పార్టీయే సూచించి దానినవలంబించుటకు అనుమతి నీయవలెనని పార్లమెంటరీ బోర్డువారిని కోరినచో బాగుండునని కరంత్ గారు సూచించిరి. పార్లమెంటరీ బోర్డువారి ఉత్తరువులను పూర్తిగా పరిశీలించి వారి ఉత్తరువులప్రధాన సూత్రములఆధారంపై నే ఒక పరిష్కారమార్గమును నిర్ణయించుటకు ఒక కమిటీని నియమించవలెనని వారు సూచించిరి. కమిటీ అట్టి పరిష్కారమార్గమును సూచించగలిగినచో పార్లమెంటరీ బోర్డువారే అనుమతినీయగలరని వారు చెప్పిరి. ఏదైననూ డిల్లీ తిరిగివెళ్లక తప్పదని నాడార్ గారు చెప్పగా అందరూ అంగీకరించిరి. ఇట్లు కమిటీని నియమించు విషయమై వోటుతీసుకొనబడినది. ఇద్దరు తప్ప మిగతావారందరూ అంగీకరించిరి.

కమిటీకి 11 మంది సభ్యులుండవలెనని, వారంరోజుల్లో వారినివేదిక తయారుకావలెనని, ప్రధాని సూచించిరి. దానికందరూ అంగీకరించిరి. సభ్యులను ప్రధానియే నియమించునట్లు నిర్ణయమైనది. సభ్యులపేర్లు నేడు ప్రకటింపబడును. మల్య నిషేధం మొదలగు విషయములపై చర్చ 20 వ తేదీకి వాయిదా వేయబడింది.

కమిటీ సభ్యులు

ఈ క్రిందివారు కమిటీసభ్యులుగానుండెదరు.

శ్రీయుతులు కే. ఆర్. కరంత్, యస్. యస్. పరదాచారి, ఆత్మకూరు గోవిందాచారి, కే. రాజారామనాయుడు, ఆర్ వి. స్వామినాథన్, కే. కామరాజ నాడార్, గౌతులచ్చన్న, ఓ. వి. రామస్వామిగౌండర్, కళా వెంకట్రావు, నాచియప్ప గౌండర్, గెడ్డం పద్మనాభరావుగార్లు.

పై కమిటీవారు శనివారం (ఆగస్టు 14) సాయంకాలం 4 గంటలకు పెక్రటేరియట్‌లో సమావేశమయ్యెదరు.

బిల్లు వాయిదా వేయవలెనని రైతు ప్రతినిధుల విజ్ఞప్తి

శ్రీ గౌతులచ్చన్న, వి. వెంకట సుబ్బారెడ్డి, యస్. వెంకయ్య మొదలగు ఈనాము జమీందారీరైతుల ప్రతినిధులు కొందరు నిన్న (గురువారం) సాయంకాలం 5గంటలకు రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారివద్దకు రాయభారముపై, ప్రస్తుతానికి జమీందారీ రద్దుబిల్లును వాయిదా వేయవలెనని విజ్ఞప్తి చేసిరి.

కాంగ్రెస్ హైకమాండువద్దకు జిల్లావారి ఉత్తరువులను సరణ చేయవలసిందని

హైదరాబాద్‌లోని విదేశీయులు

ఖాళీచేయించుటకు ప్రత్యేకోద్యోగి

న్యూఢిల్లీ, ఆగస్టు 13: హైదరాబాదులోనున్న సుమారు 300 మంది బ్రిటిష్ జాతీయులను (కెనడియన్లతోసహా) సంస్థానంనుండి ఖాళీచేయించునిమిత్తం నియోగింపబడిన మేజర్ ఫ్రై ప్రస్తుత సందిగ్ధావస్థ ముగిసేవరకూ అక్కడే ఉంటూదని తెలియుచున్నది.

సంస్థానంలోని బ్రిటిష్‌వారి గతుబడులు మరి ఏమీలేదని నిజాం ప్రభుత్వం స్పష్టపరచినట్లు. హైదరాబాదు సమస్యపై ఇటీవల బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించిన వైఖరినిబట్టికూడా సంస్థానంలో బ్రిటిష్ ప్రతికూలభావాలు వృద్ధిపొందుతున్నవని మేజర్ ఫ్రై డిల్లీలోని బ్రిటిష్ హైకమీషనర్‌కు తెలియజేసినాడట.

నిజాం సైన్యంలో పనిచేసే బ్రిటిష్ పైనికాధికారులు లేక పదవులకు రాజీనామా నివ్వవలెననికూడా బ్రిటిష్ ప్రభుత్వపు ఆదేశప్రకారం బ్రిటిష్ హైకమీషనర్ వారిని అడిగినట్లు తెలియుచున్నది.

బెర్లిన్ సోవియట్ దిగ్బంధనపలితం

బెర్లిన్, ఆగస్టు 13: సోవియట్‌రష్యా దిగ్బంధము ప్రయోగించిన కారణంగా పడమటి బెర్లిన్ ప్రాంతంలో లక్షమంది జర్మన్లు నిరుద్యోగులైనారని, ముడిపదార్థములు రోజు రోజూ తరిగిపోవుచుండుటచేయింకా అనేకమంది నిరుద్యోగులయ్యే సూచన కన్పించుచున్నదని తాజా అంచనాలనుబట్టి తెలియుచున్నది.

కోరుటకు వ్యతిరేకావలెనని వారు కోరినారు.

ఆంధ్రరాష్ట్ర జమీందారైతు సంఘము

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ జమీందారీ ఉపసంఘము ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్ సంఘము ఆంధ్రరాష్ట్ర జమీందారైతు సంఘముల కార్యవర్గముల సంయుక్త సమావేశము 17-వ తేదీ మధ్యాహ్నం 12 గం॥ లకు మద్రాసు ఆంధ్ర కాంగ్రెసు సంఘ ఆఫీసులో (స్ట్రిప్లికేన్ హైరోడ్డు) జరుగునని జమీందారైతు సంఘాధ్యక్షులు నాగిసేని వెంకయ్యగారు వ్రాస్తున్నారు.

ఆంధ్ర, రాయలసీమ మహాసభలు ఒప్పందం

(1-వ పేజి తరువాయి)

క్రిష్ణగిరి తాలూకాలలో ఆప్రాంతాలపై తమ అక్రమ, అన్యాయ హక్కులను ప్రచారం చేస్తున్నారని ఆప్రాంతీయులు మంచి రిపోర్టులు వస్తున్నవి. హోసూరు, క్రిష్ణగిరి తాలూకాలలో నివసించు వారిలో అత్యధిక సంఖ్యాకులు తెలుగువారే. ఆ ప్రాంతాలలో ఆంధ్ర సంస్కృతి విస్తారంగా వ్యాప్తి చెందియున్నది. అట్టి ప్రాంతాలను పొందడానికి తమిళనాడు, కర్నాటక కాంగ్రెసు సంఘాలు ప్రచారం సాగించుట అసమంజసం.

"అంతేగాక తమిళనాడు కాంగ్రెసు సంఘం పెద్దలు కొందరు ఆంధ్రదేశంలోని కొన్ని భూభాగాలపై పూర్తి అధికారాలతో అసంబద్ధమైన హక్కులను ప్రకటిస్తున్నారు. కర్నాటకులు కూడా బ్లారి, అనంతపురం జిల్లాల్లోని కొన్ని ఆంధ్రతాలూకాలు తమకు చెందవలెనని ప్రచారం సాగిస్తున్నారు. ఆంధ్రులుగానీ, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంవారుగానీ యిట్టివంటి న్యాయ సమ్మతముగాని హక్కులను యేనాటికీ సమర్థించగు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం యితర రాష్ట్ర కాంగ్రెసు సంఘాలతో సుహృద్భావంతో మెలగాలనే ప్రయత్నిస్తూ వస్తున్నది. యీ సందర్భంలో తమిళనాడు, కర్నాటక కాంగ్రెసు సంఘాలవారి యీ ప్రవర్తన రాష్ట్ర కాంగ్రెసు సంఘాల సంఘీభావమును భంగపరచి, విభేదాలకు దారి తీయగలదు. భాషా ప్రయుక్తరాష్ట్ర పరిశీలక సంఘం, ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాల నిర్మాణానికై విషయ సేకరణ చేస్తున్న యీ సమయంలో తమిళనాడు, కర్నాటక సంఘాలు తమ ప్రవర్తనతో ప్రజానీకాన్ని మధ్య పరచాలని ప్రయత్నించడం అసమంజసమైన కార్యం. ప్రజాస్వామ్య సూత్రాలనుసరించి మనం ప్రజాభిప్రాయాన్ని కనుగొనడం జరవాల్సిన్నదే జనపాలి. యే ప్రాంతాలపైనా ఏవైనా హక్కులను క్రమబద్ధంగా, న్యాయమార్గం ద్వారానే ప్రకటించాలి. అంతేకే తమిళనాడు, కర్నాటక సంఘాలవారిని, ఆంధ్రులకు న్యాయయుక్తంగా, క్రమబద్ధంగా చెందిన ప్రాంతాలను వక్రమార్గాలద్వారా సంపాదించడానికి చేసే యత్నాలను సహించబడవని, భాషారాష్ట్ర పరిశీలకసంఘం వారి కృషికి అడ్డు తగిలే కార్యకలాపాలకుగానీ, రాష్ట్రకాంగ్రెసు సంఘాలలోని పరస్పర మైత్రిని చెడగొట్టే కార్యకలాపాలకుగానీ, దిగ్భ్రాంతి వెలిబుచ్చుతున్నాము.

రాష్ట్రంలో ఆహారపరిస్థితి

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో చర్చ

చెన్నపట్నం, ఆగస్టు 13: మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ తెరిగి నేడు సమావేశమైనప్పుడు, ప్రశ్నల కాలనంతరం ఆహార పరిస్థితిపై చర్చ (గత సమావేశం తరువాత) కొనసాగింది.

శ్రీ బి. వి. నారాయణస్వామినాయుడుగారు ఈక్రింది తీర్మానమును ప్రతిపాదించిరి.

1948 ఏప్రేలునుంచి రెండు మణుసుల బస్తాకు 0-12-0 తగ్గింపు ధరను ఉపసంహరించి మొదటవున్న ధర 14-3-0 పునరుద్ధరించవలెను. ప్రభుత్వమునకు మిల్లువాళ్లు ఇచ్చుచున్న 0-12-0 ఆణాలను రైతులకు ఇవ్వవలెను. నాయుడుగారు తీర్మానముపై మాట్లాడుచూ 140-150 రూ/లు పెట్టుబడి పెట్టినచోట 157 విలువగల ఉత్పత్తి వచ్చుచున్నదనియు, విదేశ ధాన్యమునకు 21-11-0 చొ॥న, బరిస్సాకు రూ 14 పైచిల్లర ఇచ్చుచూ 12-4-0 మాత్రమే మన రైతుల కిచ్చుట అన్యాయమనియు, చెప్పిరి.

డా॥ జాన్‌గారు మాట్లాడుచూ ఆహారంపై కంట్రోల్ తొలగింపు అనంతరం ధరలు నిర్నిబంధంగా పెరిగిపోయిన పనిరి. రాష్ట్రంలో అనేకమంది ప్రజలు చాల యాతనలకు లోనగుచున్నారనిరి. తిన్నెవెల్లిలో ఒక తల్లి, బిడ్డ ఆకలిచల్ల చనిపోయినారని తెలిసిరి. వీరి మృతికి ప్రభుత్వ అశ్రద్ధయే హేతువనిరి. దేశంలో ఆహారం లేకపోలేదనియు, ప్రభుత్వ అశ్రద్ధవల్ల ధరలు పెరిగిపోయి ప్రజలకు అందుట లేదనియు వివరించి, బ్లాక్‌మార్కెట్ పద్ధతులను ప్రభుత్వం తెలుచుకొన్నచో అణగదొక్కగలదు. కాని వారి మైత్రిని కోరుచున్నందువల్ల వారటు చేయుట లేదనిరి. కఠినంగా రేషనింగు అమలులో ఉన్న చెన్నపట్నంలో కూడా బ్లాక్‌మార్కెట్‌లో బియ్యం అపారంగా కొరుకుతున్నదంటే ప్రభుత్వ అశ్రద్ధయే కారణమనిరి. దేశంలో ఆహారం ఉండికూడా ప్రజలకు అందజేయకపోయిన ఈ ప్రభుత్వం నిలుచుటకు అర్హతలేదనిరి. ఆహార పరిస్థితి తృప్తికరంగా లేకపోయినప్పటికీ, తృప్తికరంగా ఉన్నదని ప్రభుత్వం ప్రచారం చేస్తున్నదని నిందించిరి. ధాన్యోత్పత్తి వృద్ధికి ప్రభుత్వం మనస్ఫూర్తిగా ఏమీ చేయుట లేదనిరి.

ఇంతలో సభ ఫలహారమునకు విరమించినది.

కాందిశీకుల జనాభా లెక్కలు

రాష్ట్ర ప్రభుత్వములకు సంస్థానయూనియన్‌లకు కేంద్రప్రభుత్వ తాఖీదు

న్యూఢిల్లీ, ఆగస్టు 12: పాకిస్థాన్‌నుంచి ఇండియాకు వలస వచ్చిన కాందిశీకుల జనాభా లెక్కలను తయారు చేయుటకు వెంటనే చర్య యేర్పాట్లు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వములకు సంస్థాన యూనియన్లకు కేంద్ర ప్రభుత్వం తాఖీదు నిచ్చినట్లు తెలియుచున్నది. దేశమంతటా యీ జనాభా లెక్కలు ఒకే సారి జరుగవలెననియూ కేంద్ర ప్రభుత్వం తెలిసినదట.

తూర్పు బెంగాలు కాందిశీకులు

డిల్లీ, ఆగస్టు 11: తూర్పు బెంగాలు నుండి కాందిశీకులుగా వచ్చినవారు కూచ్ బీహారు 15,050 మందియును త్రిపురాలో 1 లక్షమందియును కలరని నేడు ఇండియా పార్లమెంటులో అరుణ చంద్రగుహగారు అడిగిన ప్రశ్నకు సమాధానముగా మోహనలాలు సక్సేనాగారు చెప్పిరి.

అనుబంధ ప్రశ్నలకు గోపాలస్వామి అయ్యంగారు జవాబు చెప్పుచు అస్సాము రాష్ట్రములోనికి హిందువులుగాని ముహమ్మదీయులుగాని కాందిశీకులుగా తూర్పు బెంగాలునుండి రానిచ్చుటలేదనియు ఇదివరకు వచ్చినవారికి మాత్రము వసతి సౌకర్యములను చేయుచుమనియు చెప్పిరి.

పాకిస్థాన్‌కు రెండు యుద్ధనౌకలు: 75 విమానాలు

బ్రిటిషు ప్రభుత్వం దగ్గర పాకిస్థాన్ కొన్న రెండు చిన్నరకపు యుద్ధనౌకలను బ్రిటిషు ప్రభుత్వం ఆగస్టు 23 వ తేదీన పాకిస్థానుకు పంపనున్నదని తెలుస్తున్నది. ఈ నౌకలలో పనిచేసే పాకిస్థాన్ నావికులు, ఉద్యోగులు ఇప్పుడు బ్రిటన్లో శిక్షణ పొందుచున్నారు.

ఇదికాక 75 స్పిట్‌ఫైర్ విమానాలనుకూడా పాకిస్థాన్ విమానదళానికి కొన్నారు. అవి త్వరలోనే పాకిస్థాన్ చేరగలవు. (యు. పి. ఐ.)

సింధునది పొంగి విశేషనష్టం

కరాచీ, ఆగస్టు 12: సింధునది పొంగుట వలన వరదలు వచ్చి విశేషనష్టమును కలింపుచున్నవని, తెలియుచున్నది. లాడ్గానా జిల్లాలో 3 పెద్దకాలువల గుండా వరదనీటిని పారించి దానిని బంజరు భూములలోనికి త్రిప్పుటచేత, ఆ జిల్లాకు పెద్దనీటి గండము తప్పినది. సుక్కూరు, రూక్, గోస్సాన్జీ, అర్రైకాల మధ్య రైలు కట్టలు తెగి పూర్తిగా శిథిలమైనవి. సుక్కూరు షికార్పూరుల మధ్యబాట పూర్తిగా నీటి అడుగునమున్నది. ఆ చుట్టుప్రక్కల 20 గ్రామాల వరకు నీటితాకిడిలెగిలి నష్టం సంభవించినది. మిలిటరీవారు కూడా వచ్చి సహాయము చేయవలసి వచ్చుచున్నది.

వరద పరిస్థితి ప్రమాద సూచకంగానే ఉన్నదిగాని ఇంజనీయర్లు ధరవలేదంటున్నారు. వరదలవలన ముఖ్యంగా సింధు రాష్ట్రపు రబీపంటకు నష్టం కలగవచ్చు.

సింధు కళాశాల విద్యార్థుల నిరశన వ్రతం

కరాచీ, ఆగస్టు 12: ఇక్కడి సింధు కళాశాలలోని 7 గురు విద్యార్థులు తమ కళాశాలలోని లలితకళా భవనమును సింధు ముస్లిం కళాశాలగా మార్చుటకు అసమ్మతిని చూపుచు ఆమరణాంత నిరశనవ్రతమును చేపట్టినారని, గత వారమునుండి ఈవిషయమై ఆందోళన జరుగుచున్నది.

ఇటీవల సింధు రాష్ట్రమునుండి లక్షల కొలదీ ముస్లిమేతరులు నిర్గమించినందున, అంతవరకూ వారిచే నడుపబడుచు, ఎక్కువగా వారికే ఉపయోగపడుచు సుమారు 34 లక్షల రూపాయల ఆస్తికలిగిన చాల కళాశాలలను సింధు ప్రభుత్వము స్వాధీనపరచుకొన్నది. వాని పేర్లు మాత్రము మార్చుటలేదని వారు స్వాధీనసమయమున వాగ్దానముచేసిరి. కాని ప్రస్తుత చర్య వాగ్దాన భంగముగానుండుటచే నిరశనదీక్షమున్నగు ఆందోళనచర్యలు ప్రారంభమయినవి.

కరాచీ, ఆగస్టు 12: కరాచీని సింధు రాష్ట్రంనుండి విడదీసినతరువాత సింధు రాష్ట్రములోని జిల్లాలు 8 అగుటకుబదులు 9 అగును. ఏలనగా కరాచీబదులు తట్టా అనుఒకజిల్లా, హ్యూరుల ఆందోళన ఫలితంగా సాంఘార్ అను మరొకజిల్లా నిర్మింపబడుచున్నవి.

ఇపీఫకీర్ అనుచరులకు మూడేళ్ల ఖైదు

కరాచీ, ఆగస్టు 12: ఇపీఫకీరు అను యాయులని బన్నూలో అరెస్టుచేయబడిన 11 గురికి 8 ఏండ్లు చొప్పున శిక్ష విధింపబడినదని డాన్ పత్రిక తెలుపుచున్నది.

తెనాలిపురపాలక సంఘం రద్దు?

ప్రభుత్వంవారి నోటీసు

తెనాలి, ఆగస్టు 12: స్థానిక పురపాలక సంఘాన్ని ఒక ఏడాదిపాటు ఏలరద్దు చేయరాదో తెలుపవలసినదిగా కోరుతూ ప్రభుత్వం చైర్మన్‌గారికి నిన్న నోటీసు అందచేసిరి.

చైర్మన్ రావిసత్యనారాయణగారునేడు జరిగిన పురపాలకసంఘ అత్యవుసర సమావేశంలో ఈ సంగతి వెల్లడి చేసిరి.

పురపాలకసంఘం సకాలంలో బడ్జెట్ పాస్ చేయలేదని, సమావేశములలో చైర్మన్ తగిన విధులను సరిగా నిర్వర్తించడంలేదని, కనుక సంఘాన్ని ఒక ఏడాదిపాటు ఏలరద్దుచేయరాదో నోటీసు అందిన నెలరోజులలోగా తెలుపవలెనని ప్రభుత్వం కోరినది.

గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షేపణ

గుంటూరు, ఆగస్టు 13: తెనాలి పురపాలక సంఘమును ఒక సంవత్సరం వరకు రద్దుచేయవలెనని

సింగర్ రేడియోలు
43 చర్చిగేట్ వీధి,
బొంబాయి 1

గొప్పరకం రిస్టువాచీలు



స్విస్ తయారు. టైం సరిగా చూపును. ప్రతిటీ 8 యేళ్లు గ్యారంటీ. రాళ్ళు అమర్చినది.
నెం. 1 వాచి- గుండ్రం లేదా చదరం-
క్రోమియం కేసు రు. 18-8
డిటో మేలిరకం రు. 20-8
బల్లవరుపు 4 లేక 5 రాళ్ల క్రోమియం కేసు రు. 22-8
మేలిరకము చిన్నది రు. 24.8
రోల్డుగోల్డు (10 ఏళ్ళుగ్యారంటి) రు. 50/-
15 రాళ్ళు క్రోమియం మేలిరకం రు. 38/-
15 రాళ్ళు రోల్డుగోల్డు (10 ఏళ్ళు గ్యారంటి) రు. 75/-
పై ఏగడియారమునకైనా సెంటర్ సెకండ్ రేడియంపు రు. 5/-లు అదనము.
నెం. 2.3 వాచి. రెక్టాంగులర్ లేదా టూనూ ఆకారం. డిటో నెం. 4 వంకరఆకారం. బ్రైట్ క్రోమియంకేసు 4 లేక 5 రాళ్ళు రు. 38/-
డిటో మేలిరకము రు. 40/-
రోల్డుగోల్డు (10 ఏళ్ళుగ్యారంటి) రు. 55/-
15 రాళ్ళు రోల్డుగోల్డు రు. 85/-
అలారంటైం పీసు
ఖరీదు రు. 18/- రు. 22/- మేలిరకం రు. 25/-.
పోస్టేజివేరు. ఏ 2గడియారాలకైనపోస్టేజిఉచితం.
Standard Watch Co,
P. B. No. 11419, Calcutta 6 (AP.)

నెరసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయ నక్కరలేదు. ఆయుర్వేద చికిత్స. తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, దబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచమై యుండిన రూ 2-8-0. మధ్యరకమైయుండిన రూ 3-8-0, పూర్తిగా యుండిన రూ 5-5-0,
గమనింపు:-ఇది మెదడుకు కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము.
Kesh Ranjan Aushadhalaya,
M. 63, P. O. Raniganj (Burdwan)

మీ ధన. మాన. ప్రాణములను ఘాతకులు. వన్యమృగాలనుండి కాపాడుకొనుడు.
ఇంటిచద్ద. పనభోజనాల్లో. లేదా ప్రయాణాల్లో యీ రివాల్వరు మీ విశ్వసనీయమైన స్నేహితుడుగా మనకరించును. 6 గుండ్ల ఆటోమేటిక్ రివాల్వింగుదిన్కు అమర్చబడిన ఇది పేరిరకపు అమెరికన్ విస్టలుతో సరిపోగును. 16 కొనుటకు పైగా బరువుకలిగి 9 అంగుళాల దరకు అగ్నికణముల విరజిమ్ముతూ భయంకరమైన ప్రేలుడు శబ్దము నిచ్చును. ఇప్పుడే ఒకటికొని ఈ అత్మరక్షణసాధనంలేకుండా వుండకండి.
గుళ్లతో వెల
నెం 222 333 444
రు. 9/8 రు. 7/8 రు 8/8
అదనంగా 4 డజన్లు గల్గు రు. 4/8. పిస్టలు నేసెతో, తోలుబెల్టు నెం 1-8 రు. 5/- యూనివర్సింగ ఆయిల్‌సీసా 1 8 రు. 1/-.
WILSON TRADING CORPORATION
P. B. 242, CALCUTTA (AP. 2)



సపట్ అండ్ కో,
డిపార్టుమెంటు MS, MS2, బొంబాయి 2.

స్టెర్లింగు బాకీ విషయమై బ్రిటన్ - భారతదేశాల ఒడంబడిక

అధినివేశ శాసనసభలో తీవ్రవిమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 12: ఈవేళ భారత శాసనసభలో బ్రిటన్ ఇండియాకు చెల్లించవలసిన స్టెర్లింగ్ బాకీల విషయమై ఇండియా ఆర్థికమంత్రి షణ్ముఖం చెట్టిగారు బ్రిటిష్ ప్రభుత్వంతో చేసుకునివచ్చిన ఒడంబడికను తీవ్రంగా విమర్శించారు. జడ్. హెచ్. లారీ, ప్రొ॥ పిబన్‌లాల్ శాక్సేనా, శ్రీమతి రేణుకారే, ప్రొ॥ కె. టి. షా మొదలైనవారు ఒడంబడికను అతి తీవ్రంగా విమర్శించి, తరతరాలుగా మన వంశస్థులందరూ ఇటువంటి నష్టదాయకమైన ఒడంబడికను చేసుకున్నందుకు మనలను నిందిస్తారనికూడా అన్నారు. చర్చలకు ఆర్థికమంత్రి సమాధానమిస్తూ దీర్ఘప్రసంగం చేసినాడు. ఈ రోజు చర్చ ముగియనందున సభాధ్యక్షుడు ఆర్థిక మంత్రితో సంప్రదించినమీదట, రేపుకూడా ఈ చర్చను సాగించటానికి నిర్ణయించినాడు. చర్చ ప్రారంభమయేముందు అధినివేశ శాసనసభ, వాణిజ్యమంత్రి ప్రతిపాదించిన విద్యుచ్ఛక్తి బిల్లును ఆమోదించినది.

చర్చ వివరాలు

నేడు సమావేశంలో ఆర్థికమంత్రి 216,27,18,000 రూపాయల నౌకపద్దుకిందనూ, 65 కోట్ల 88 లక్షల రూపాయలను మరొక పద్దుకిందనూ పార్లమెంటరీ గ్రాంట్లుగా మంజూరు చేయవలెనని ప్రతిపాదించటంతో చర్చ ప్రారంభమయినది. మొదటి మొత్తం స్టెర్లింగ్ బాకీ పరిష్కారంలో, బ్రిటిష్ ఉద్యోగులకు (ఇండియా ప్రభుత్వంకింద పనిచేసిన ఉద్యోగులు) పెన్షన్లు ఇవ్వటానికి మూలధనంగానూ, రెండవ మొత్తం, ఆ ఒడంబడిక కంటానే నిర్ణయించబడిన రక్షణ వ్యయంకిందనూ కోరబడినవి. ఈ గ్రాంట్లను ఇవ్వవలసినదని ప్రతిపాదిస్తూ ఆర్థికమంత్రి ఈ కిందివిధంగా వివరించినాడు.

ఆర్థికమంత్రి ప్రసంగం

"భారతదేశ విభజన జరిగినప్పుడు పాకిస్తానుకు రావలసిన స్టెర్లింగ్ బాకీలను కూడా మనమే వసూలుచేసి ఇవ్వవలెనన్న పూచీపేర్పడినది. అందువలన స్టెర్లింగ్ బాకీల విషయమై ఒక పరిష్కారం చేసుకొనటం చాల ముఖ్యంగా పరిణమించినది. ఈ పరిష్కారం లో మూడు అంశాలు ఉన్నవి. (1) మనదేశంలో ఉద్యోగాలు చేసి రిటైరయిన బ్రిటిష్ఉద్యోగుల పెన్షన్ల కింద కొంతనిధిని బ్రిటన్‌కు అప్పగించటం (2) మనదేశంలో ఉన్న బ్రిటిష్‌వారి సైనిక స్థావరాలకు, ఆయుధ గిడ్డంగులకు జీతాలు చెల్లించటం (3) రాగల 3 సం॥ల లోనూ బాకీలకింద విదేశద్రవ్యాల రూపంలో చెల్లు చేయబడే మొత్తములు.

పెన్షన్ల విషయమైనంత 216,27,18,000 రూపాయలను స్టెర్లింగు బాకీలలో చెల్లు వేయ అంగీకరించాము. పాకిస్థాన్‌వంతు పెన్షన్లనుకూడా మనమే చెల్లిస్తున్నాము. ఈ మధ్య మన ప్రభుత్వం చేసిన శాసనం ప్రకారం ఆ పెన్షన్లకైమనం రాబడి పన్నులనుకూడా నిధించవచ్చును. బ్రిటనుకు నిధిని ఇస్తున్నప్పటికీ, పెన్షన్లను బ్రిటిష్ వ్యక్తులకు చెల్లించే బాధ్యతి మనమీదనే పెట్టుకొనటంలో ఒక ముఖ్యప్రయోజనం వున్నది. మన దగ్గర పెన్షన్లు తీసుకునే వ్యక్తులు మనపట్ల విశ్వాసం కలిగి, అనుకూలంగా ఉన్నంతకాలమే పెన్షన్లు యిస్తాము. బాధ్యతి మనమీద వుండటం వలన ఆ ఉద్యోగులు మనపట్ల తప్పకుండా సద్భావంతో ఉంటారు.

మన దేశంలో సైనిక స్థావరాలు మొదలైన స్థిరాస్తుల విలువ 3750 లక్షల పౌండు ఉంటుందని అంచనా వేయబడినది. వాటికి మనం 1000 లక్షల పౌండ్లనే చెల్లిస్తున్నాము: మన దేశంలో వున్న ఆయుధ గిడ్డంగుల అసలు ధరలో 100-కి 27 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నాము. పాకిస్థాన్‌కు అన్ని రకాల ఆయుధాలను మనం సప్లయి చేయవలసివున్నది. వాటి విలువకింద పాకిస్థాన్ దాదాపు 25 కోట్ల రూపాయలను స్టెర్లింగ్ రూపంలో యిస్తుంది. ఇది పరరకు బ్రిటనుతో మనం చేసుకున్న ఒడంబడికలన 8 కోట్లపౌండ్లు మనం వినియోగించుచున్నాము. ఈఒడంబడిక ప్రకారం మరొక 8 కోట్లపౌండ్లు నిధులు అయినవి. అంటే వచ్చే 3 సం॥లలోనూ మనం 16 కోట్ల పౌండ్లను వాడుకోవచ్చును.

ఇదివరకు మనం పౌండ్లను వినియోగించుకొనలేకపోయినామంటే అది మనకర్మే. పోర్చుగల్, బెల్జియములు తప్ప మిగిలిన యూరపుదేశాలన్నిటిలోనూ, కొన్ని అమెరికన్ దేశాలలోనూ ఇబ్బందుగా మరుకులు కొనుక్కునే అవకాశాలు మనకు లభించినవి. ప్రభుత్వం ఒక నిర్ణీత పారిశ్రామిక విధానం పెట్టుకోనందువలనకూడా మనం పౌండ్లను వినియోగించుకొనలేకపోయినాము. ప్రభుత్వ సహకారం గల జాయింట్ స్టాక్ కంపెనీలుకూడా ప్రయోగ్యాహం పొందటంలేదు. అందువలన సొంత వ్యాపారాన్ని, విదేశాలలో నివసించినా, ప్రస్తుత పరిస్థితులలో ప్రోత్సహించక తప్పదు.

కీ॥శే॥ డా॥ యల్లాప్రెగ్గడ సుబ్బారావుగారు

ఖండాంతర కీర్తిగడించిన సుప్రసిద్ధ శాస్త్రవేత్త

పెరల్‌రివర్-న్యూయార్కు, ఆగస్టు 11: అమెరికాలో లీ-డెర్లీ లాబొరేటరీసునందు పరిశోధక డైరెక్టరుగా నుండిన డాక్టరు యల్లాప్రెగ్గడ సుబ్బారావుగారు 52 సంవత్సరముల వయస్సున గత సోమవారము నాడు అమెరికాలో న్యూయార్కునందు పెరల్‌రివరుద్ద స్వర్గస్థులైరి. వీరి తల్లియును, సోదరుడును, సోదరియును భారతదేశములో కలరు.

సుబ్బారావుగారు మదరాసు రాష్ట్రములో జన్మించి అమెరికా సంయుక్త రాష్ట్రములకు 1923 సం॥లో వచ్చిరి. వీరు రసాయన శాస్త్రవేత్తగా అంతర్జాతీయ విఖ్యాతి గడించిరి. లీడెర్లీ లాబొరేటరీసులోని ఇతర శాస్త్రవేత్తలతో కలిసి వీరు యిటీవల క్రొత్తగా "ఆరియోమిసిన్" అను నొక ఔషధ ద్రవ్యమును కనిపెట్టిరి. పెన్సిలిను ఔషధ ప్రయోగమునకు గాని, స్ట్రెప్టోమిసిన్ ఔషధ ప్రయోగమునకు గాని లొంగనటువంటి అంటుజాడ్యములకు "ఆరియోమిసిన్" మంచి గుణమిచ్చును.

డాక్టరు సుబ్బారావుగారు ఇదివరలో పెన్సిలిను పరిశోధనలయందును స్ట్రెప్టోమిసిన్ పరిశోధనలయందును చాలా కృషి చేసిరి. వారి కృషి వల్లనే గత సంగ్రామకాలమందు ఆ ఔషధములు విరివిగా సప్లయిచేయుటకు సాధ్యమయ్యెను.

మద్రాసునుండి వెలసిన యీ డాక్టరు "అత్యుత్తరు భారతీయ శకర శాస్త్రజ్ఞుడు" అను విఖ్యాతిపొందెను. అతి దారుణమైన పాండువ్యాధి (రక్తము క్షీణించి పాలిపోవుట) విషయములో తీగ చేసిన నూతన పరిశోధనలవల్ల ప్రాత సిద్ధాంతము లన్నియు తారుమారైనవి. కండరముల సంకోచమువల్ల ఇది సంభవించు చున్నదనెడి పాత సిద్ధాంతమును ఖండించిరి. శకరదులోని భాస్వరపదార్థము ఇందుకు ముఖ్య కారణమని నిరూపించుటకు అనేక పరిశోధనలు చేసిచూపిరి. శిశిరములోని భాస్వరమును నిర్ణయించుటకు కొన్ని పద్ధతులను కనిపెట్టిరి. గత 20 సంవత్సరం డియు యీ సిద్ధాంతములు శాస్త్రీయ ప్రమాణముగా నుండెను.

డా॥ సుబ్బారావుగారు మద్రాసు విశ్వవిద్యాలయమునందు యం. బి. సి. యం. డిగ్రీని, యం. యస్. సి. డిగ్రీని పొందిరి. లండను విశ్వవిద్యాలయములో ట్రాపికల్ మెడిసిన్ (ఉష్ణదేశ వైద్య) విషయమును పొందిరి. తీగ 1923 సం॥లో అమెరికా సంయుక్త రాష్ట్రములకువచ్చి హార్వార్డు విశ్వవిద్యాలయములో బయోకెమిస్ట్రీ యందు (జీవరసాయన శాస్త్రమందు) పట్టభద్రుడయినారు. తీగ హార్వార్డు విశ్వవిద్యాలయములో బోధకులుగా మియమింపబడిరి. అటుపిమ్మట ఉపాధ్యాయులుగాను అటుపిమ్మట పరోపాధ్యాయులుగాను నియమింపబడిరి. అటుపిమ్మట తీగ 1940 సం॥లో న్యూయార్కులోని పెరల్‌రివర్ నున్న లీడర్ల లాబొరేటరీసులో తీగ పరిశోధనాధ్యక్షులుగా నియమింపబడిరి. శిరస్సంబంధమైన వ్యాధివల్ల మరణించిరి.

వీరిని గురించి న్యూయార్కులోని హెరాల్డు ట్రిబ్యూను పత్రిక యిటు వ్రాసెను. డా॥ సుబ్బారావుగారు తమ పరిశోధనలు అనేకము అపారముగా నున్నవనే ఆశ పడుచుపొందుతూ అనేక యత్నములను తెలిసికొనవలెనని యెప్పుడు ఏదో ప్రయత్నము చేయుచూనేఉండేవారు. సామాన్య మానవునితో ఆయనను పోల్చి ఆయన గొప్పతనమును మనము గణ తెంచిన యెడల ఆయన కేవలము నిశ్శబ్దానివయమని చెప్పవలెను. అదికూడా ఆయనకు చాలదు. ఆయనకు ఇంకా అనంతమైన అనేక విషయములను తెలిసికొనవలెనే తృష్ణ అనునకు కలదు.

ఈ పత్రికలలోని సంపాదకీయ వ్యాసములో సుబ్బారావుగారు తమపరిశోధనల మూలముగా సాధించిన విషయములను చేర్కొనెను. యింటివి అపార విజ్ఞాన పరిశోధన అయన చేసినప్పటికి తన చూపులతోను పాటి విద్యార్థులతోను ఆత్మీయంగా వినమ్రుడై సంచరించుచుండుటవల్ల ఆయనను వారందరు పూజించుచుండెడివారు. 52 సం॥ వయస్సులో డా॥ సుబ్బారావుగారు మరణించుటవల్ల వైద్యశాస్త్ర పరిశోధనా ప్రపంచమున ఒక ముఖ్యస్థానమూర్తి అంతరించెను.

ఆంధ్రజిల్లాలలో అధికవర్ష సూచన

చెన్నపురి, ఆగస్టు 12: బంగాళాఖాతంలో వికాళములోనికి మార్పుగా 200 మైళ్ళలో ఏర్పడిన వాయుగుండం వాయవ్యదిక్కుగా గాలి ఉత్తర దిక్కుగానే కదులుచు. ఇది ప్రస్తుతం కళింగపట్నానికి 120 మైళ్లు తూర్పుగా వున్నది. ఈ తీరాంధ్ర జిల్లాలలో విస్తారంగా వర్షం కురిసింది.

14వ తేదీ ఉదయం లోపుగా పశ్చిమ గోదావరి, విశాఖ, గుంటూరుజిల్లాలలో జనకర్షం కురిసే సూచన లున్నవి.

దేశసేవ కైజీవితాంకితం: ఆగస్టు 15 న చేయవలసిన ప్రతిజ్ఞ

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 12: "ఆగస్టు 15 తేదీ సంతోషదినమే యైనప్పటికి ఆనాటిఉత్సవమును అంతగా సంతోషముగ - ప్రకటించుటకుగాక, మనము అనుభవించిన కష్టములను, మనముచేసిన త్యాగములను సంస్మరించుటకును, ప్రజాసేవకు పునః మనజీవితములను అంకితముచేయుటకును జరుపవలెను. ప్రజలకును, జాతీయ ప్రభుత్వమునకును, ప్రజాసేవయే లక్ష్యముగాకల ఇతర సంస్థలకును మధ్య సంపూర్ణ సహకారభావమున్నప్పుడే మనల నెదుర్కొనుచున్న అసంఖ్యాకములగు సమస్యలు పరిష్కారముకాగలవు" అని కాంగ్రెస్ మహాసభాధ్యక్షులగు డా॥ రాజేంద్రప్రసాద్ గారు ప్రథమభారత వార్షికోత్సవముల సందర్భమున ఒక ప్రకటన గావించి చెప్పుచున్నారు.

"గత సంవత్సరము ఈనాడు మనకు స్వాతంత్ర్యము సిద్ధించినది. సాతంత్ర్య సిద్ధికిపూర్వము, అనంతరముగూడ ప్రజలకు అపరిమితమైన దుఃఖము, కష్టము కలిగించు సంఘటనలు జరిగినవి. జరిగిపోయిన సంవత్సరములో మూతనముగా మనకు చేకూరిన స్వాతంత్ర్యమును ప్రజలు కోపావేశముతో ఒండొరులను హింసించుకొనుటకు దుష్టశక్తులతో పెనుసలాడవలసివచ్చెను. మనపొరుగులో నున్న యే యితర దేశమునకు యిట్టి ఉపద్రవ సంభవించియుండలేదు. ఈ విపత్పరంపరలు మనలను ముంచివేయుటకు నవిగా నుండెను" అని రాష్ట్రపతి చెప్పుచున్నాడు.

1946 సం॥ ఆగస్టు 16 తేదీన కలకత్తాలో ప్రారంభమైన ఘోరతత్యాత్యాకాండ విషయము, ఈహింసాకాండ నవఖాళీ నీహారూ. సంబాయి ఢిల్లీలకు యెట్లు వ్యాపించినది రాష్ట్రపతి వివరించి, పరిస్థితులను చక్కజేయుటకు అధికారులు చాలచక్కగా తో దృఢమైన చర్యలు గైకొనిరనికి. ఈ అల్లరులు సందర్భమున గాంధిమహాత్ముడు సాధించిన అద్భుత కార్యములను వివరించిరి.

మహాత్ముని పలుకుబడిల్లను, ప్రభుత్వము వారి దృఢ చర్య వల్లను ప్రజల విపేకము వల్లను పరిస్థితులు అత్యంతశీఘ్రముగా చక్కబడినప్పటికి పంజాబులో మాత్రము యిట్లు జరిగియుండలేదని, పరిస్థితుల ఒత్తిడిల్లు అసంఖ్యాకులగు ప్రజలు తూర్పు పంజాబునుండి పాకిస్తానుకు, పాకిస్తానునుండి అసంఖ్యాకులు తూర్పు పంజాబులకు వలసవల్లు పరిస్థితిని అంగీకరింపక తప్పక పోయెనని రాష్ట్రపతి చెప్పుచున్నారు. ఈ వలసకు దోహదాలు చేయవలసివచ్చె ననుచున్నారు. మంచి కట్టుబిట్టులు కల సంస్థ నేర్పరిచి లక్షలాది ప్రజలు అటునుండి యిటు, ఇటునుండి అటు జరుగుటకు దోహదాలు చేసెనని, ఇది అద్భుత కార్యమని, ఇందు కరుణతో పైన్యము యెంతగల్గియు గర్వింపదగునని రాష్ట్రపతి చెప్పుచున్నారు. జనాభా మార్పిడిల్లు దేశస్థిర సమస్యలు యింకను పరిష్కారముకాలేదని, ఇది యిట్లుండ నింగుపునుండి ఇండియాకు తూర్పు పంజాబునుండి ప. బెంగాలుకు 10 లక్షల నుండి 20 లక్షల ప్రజలను పంపివేయు దోహదాలు అవసరమేర్పడదని రాష్ట్రపతి చెప్పుచున్నారు. భారతదేశములో ముస్లిములకు భద్రత చేకూర్చుటకై మహాత్ముడవలంబించిన పైభరిరెయి అలుపెరుగని ప్రాణమును బలిగొనెనుచున్నారు. గాంధిమహాత్ముని మరణముల్ల భారతదేశమునకును, ప్రపంచమునకుకలిగిన మహా నష్టమును రాష్ట్రపతి వివరించుచున్నారు. కాశ్మీరు భారతదేశములో చేరుటల్లను, హైదరాబాదు దేశకూటమువల్లను కొన్ని సమస్యలుత్పన్నించిరివని, ఇవి పరిష్కారముకావలసి యున్నవని, లక్షలాది ప్రజలకును, దేశమంతటికిని ఈ సమస్యలు ఆందోళనలిగించు చున్నవని రాష్ట్రపతి చెప్పుచున్నారు.

సంతృప్తికి కారణము

కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వములు సాధించిన పని విషయమై రాష్ట్రపతి యిట్లు చెప్పుచున్నారు: పరిపాలనా సంబంధమైన విషయములలో రాష్ట్రీయ ప్రభుత్వములు అనేక కారణములు గానించినవి. ప్రజలకు లాభదాయకములగు స్కీములను చేపట్టినవి. కేంద్ర ప్రభుత్వము వారుసంతో యిట్లు కాదనములు గానించిరి. ఇట్టి స్కీములను చేపట్టిరి. కనుక, ఈ సంవత్సర కాలములో మనము సాధించిన పనులు అధికముగా నున్నవా సాధింపజాలకపోయినవనులు అధికముగానున్నవా అను విషయమును నిర్ణయించుకొనుటలో మనల నెదుర్కొన్న విపత్తులు మనలను ముంచివేయుచున్నవి, మనము కష్టములనెదుర్కొనినవాని దాటగలిగితిమని సంతృప్తి చెందదనుకము. ఐనప్పటికి దారిద్ర్యమును, ప్రజల కలిబాధను, రోగమును నిర్మూలించు గొప్పసమస్యలను మనము పరిష్కరింప జాలకపోయితిమని, స్వాతంత్ర్యసిద్ధి వల్ల యేర్పడిన కొన్ని సమస్యలనుగూడ మనము పరిష్కరింపజాలక పోయితిమని గ్రహింపవలసి యున్నది. వీనిలో సత్యంతముఖ్యమైనది శరణాగతులకు, తమ యిండ్లు వాకిండ్లు వదలివచ్చి వేయవలసిన శరణాగతులకు పునరావాస సౌకర్యములు కల్పించు సమస్య యనుట కెట్టి సందియమును లేదు. ఈ శరణాగతులలో చాలామంది యింకను చాలా కష్టము లనుభవించుచున్నారు. దేశములో నానాటికి పెరిగిపోవుచున్న ధరలనుగూడ మనము తగ్గింపజాలక పోతిమి: గత ఐదారు సంవత్సరములలో సెప్పుడు దేశములో లేకుండినంత ధాన్యము ప్రస్తుత సమయమున దేశములోనుండుటగూడ అదృష్టమే మన బట్టలమిల్లు యుద్ధ సమయమునను, యుద్ధానంతరము ఉత్పత్తి చేయుచుండిన బట్టకంటె యిప్పుడు యెక్కువ బట్ట ఉత్పత్తి చేయుచున్నవి. ఐనప్పటికి ధరలు విపరీతముగా పెరిగిపోవుచున్నవి. బట్టల ధరల పెరుగుదలవల్ల కేర్పడిన పరిస్థితి నెదుర్కొనుట ప్రభుత్వము వారికిని, ప్రజలకును కష్టముగా నున్నది.

దేశసేవచేయ ప్రతిజ్ఞ గైకొనుడు

కనుక మనము ఆగస్టు 15 తేదీని అంతగా సంతోషము వెలిబుచ్చదినముగా జరుపరాదు. మనము అనుభవించిన కష్టములను, మనము చేసిన త్యాగములను జ్ఞాపకము చెచ్చుకొనుటకోజుగాను ప్రజాసేవకు మన జీవితముల నర్పింప ప్రతిజ్ఞ గైకొనుదినముగాను జరుపవలెను. ఇట్లుచేసినయెడమనల నెదుర్కొనుచున్న అసంఖ్యాకములుసమస్యలు మనకు పరిష్కారము కలుగజేయు విధమున పరిష్కారమునకు అవకాశ ముండును. ప్రజలకును మనజాతీయ ప్రభుత్వమునకును, ప్రజాసేవయే లక్ష్యముగాగల వివిధ సంస్థలకును ముఖ్య సంబంధ సహకారభావమున్నప్పుడే ఈ సమస్యలన్నియు మనకు సంతృప్తి కలిగించు విధమున పరిష్కారము కాగలవు. భారతదేశమునందలి ప్రజాహిత సంస్థలలో ప్రధానమైనవియు, అన్నిటికంటె గొప్పవియునగు కాంగ్రెసుపై గొప్పబాధ్యత, కర్తవ్యము కలవు. తమ హృదయములను శోధించుకొనవలెనని, దానియందలి మాలిన్యమును క్షాళనము చేసికొనవలెనని, ప్రజాసేవకై తమ జీవితములను అర్పణచేయు పని ప్రతిజ్ఞ గైకొనవలెనని నేను కాంగ్రెస్ వారుపురుషులను, పురుషులను కోరుచున్నాను. మనపని యింకనుద్భూతికాలేదు. మనస్వాతంత్ర్యము స్థిరముగానూ, ప్రయోజనకరమై పరిణమించుటకు ఉండవలసినయెడల యిదివరకు కంటె దుర్కొనుటకు తీవ్రముగా సేవచేయుటయును, ఇదివరకుకంటె దుర్కొనుత్యాగము చేయుటయు అవసరమైయున్నది. స్వాతంత్ర్య పోరాటసమయమున మనము గూడిన దీక్షకంటే ఇప్పుడు ఎక్కువ దీక్ష అవసరము. మనము విశ్రాంతి గైకొనదగిన సమయము యింకను రాలేదని, విధి నిర్దిష్టమును మనకప్పగించి నింగుపునుండి ఇండియాకు తూర్పు పంజాబునుండి ప. బెంగాలుకు 10 లక్షల నుండి 20 లక్షల ప్రజలను పంపివేయు దోహదాలు అవసరమేర్పడదని రాష్ట్రపతి చెప్పుచున్నారు. భారతదేశములో ముస్లిములకు భద్రత చేకూర్చుటకై మహాత్ముడవలంబించిన పైభరిరెయి అలుపెరుగని ప్రాణమును బలిగొనెనుచున్నారు. గాంధిమహాత్ముని మరణముల్ల భారతదేశమునకును, ప్రపంచమునకుకలిగిన మహా నష్టమును రాష్ట్రపతి వివరించుచున్నారు. కాశ్మీరు భారతదేశములో చేరుటల్లను, హైదరాబాదు దేశకూటమువల్లను కొన్ని సమస్యలుత్పన్నించిరివని, ఇవి పరిష్కారముకావలసి యున్నవని, లక్షలాది ప్రజలకును, దేశమంతటికిని ఈ సమస్యలు ఆందోళనలిగించు చున్నవని రాష్ట్రపతి చెప్పుచున్నారు.

కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వములు సాధించిన పని విషయమై రాష్ట్రపతి యిట్లు చెప్పుచున్నారు: పరిపాలనా సంబంధమైన విషయములలో రాష్ట్రీయ ప్రభుత్వములు అనేక కారణములు గానించినవి. ప్రజలకు లాభదాయకములగు స్కీములను చేపట్టినవి. కేంద్ర ప్రభుత్వము వారుసంతో యిట్లు కాదనములు గానించిరి. ఇట్టి స్కీములను చేపట్టిరి. కనుక, ఈ సంవత్సర కాలములో మనము సాధించిన పనులు అధికముగా నున్నవా సాధింపజాలకపోయినవనులు అధికముగానున్నవా అను విషయమును నిర్ణయించుకొనుటలో మనల నెదుర్కొన్న విపత్తులు మనలను ముంచివేయుచున్నవి, మనము కష్టములనెదుర్కొనినవానిని దాటగలిగితిమని సంతృప్తి చెందదనుకము. ఐనప్పటికి దారిద్ర్యమును, ప్రజల కలిబాధను, రోగమును నిర్మూలించు గొప్పసమస్యలను మనము పరిష్కరింప జాలకపోయితిమని, స్వాతంత్ర్యసిద్ధి వల్ల యేర్పడిన కొన్ని సమస్యలనుగూడ మనము పరిష్కరింపజాలక పోయితిమని యున్నది. వీనిలో సత్యంతముఖ్యమైనది శరణాగతులకు, తమ యిండ్లు వాకిండ్లు వదలివచ్చి వేయవలసిన శరణాగతులకు పునరావాస సౌకర్యములు కల్పించు సమస్య యనుట కెట్టి సందియమును లేదు. ఈ శరణాగతులలో చాలామంది యింకను చాలా కష్టము లనుభవించుచున్నారు. దేశములో నానాటికి పెరిగిపోవుచున్న ధరలనుగూడ మనము తగ్గింపజాలక పోతిమి: గత ఐదారు సంవత్సరములలో సెప్పుడు దేశములో లేకుండినంత ధాన్యము ప్రస్తుత సమయమున దేశములోనుండుటగూడ అదృష్టమే మన బట్టలమిల్లు యుద్ధ సమయమునను, యుద్ధానంతరము ఉత్పత్తి చేయుచుండిన బట్టకంటె యిప్పుడు యెక్కువ బట్ట ఉత్పత్తి చేయుచున్నవి. ఐనప్పటికి ధరలు విపరీతముగా పెరిగిపోవుచున్నవి. బట్టల ధరల పెరుగుదలవల్ల కేర్పడిన పరిస్థితి నెదుర్కొనుట ప్రభుత్వము వారికిని, ప్రజలకును కష్టముగా నున్నది.

దేశసేవచేయ ప్రతిజ్ఞ గైకొనుడు

కనుక మనము ఆగస్టు 15 తేదీని అంతగా సంతోషము వెలిబుచ్చదినముగా జరుపరాదు. మనము అనుభవించిన కష్టములను, మనము చేసిన త్యాగములను జ్ఞాపకము చెచ్చుకొనుటకోజుగాను ప్రజాసేవకు మన జీవితముల నర్పింప ప్రతిజ్ఞ గైకొనుదినముగాను జరుపవలెను. ఇట్లుచేసినయెడమనల నెదుర్కొనుచున్న అసంఖ్యాకములుసమస్యలు మనకు పరిష్కారము కలుగజేయు విధమున పరిష్కారమునకు అవకాశ ముండును. ప్రజలకును మనజాతీయ ప్రభుత్వమునకును, ప్రజాసేవయే లక్ష్యముగాగల వివిధ సంస్థలకును ముఖ్య సంబంధ సహకారభావమున్నప్పుడే ఈ సమస్యలన్నియు మనకు సంతృప్తి కలిగించు విధమున పరిష్కారము కాగలవు. భారతదేశమునందలి ప్రజాహిత సంస్థలలో ప్రధానమైనవియు, అన్నిటికంటె గొప్పవియునగు కాంగ్రెసుపై గొప్పబాధ్యత, కర్తవ్యము కలవు. తమ హృదయములను శోధించుకొనవలెనని, దానియందలి మాలిన్యమును క్షాళనము చేసికొనవలెనని, ప్రజాసేవకై తమ జీవితములను అర్పణచేయు పని ప్రతిజ్ఞ గైకొనవలెనని నేను కాంగ్రెస్ వారుపురుషులను, పురుషులను కోరుచున్నాను. మనపని యింకనుద్భూతికాలేదు. మనస్వాతంత్ర్యము స్థిరముగానూ, ప్రయోజనకరమై పరిణమించుటకు ఉండవలసినయెడల యిదివరకు కంటె దుర్కొనుటకు తీవ్రముగా సేవచేయుటయును, ఇదివరకుకంటె దుర్కొనుత్యాగము చేయుటయు అవసరమైయున్నది. స్వాతంత్ర్య పోరాటసమయమున మనము గూడిన దీక్షకంటే ఇప్పుడు ఎక్కువ దీక్ష అవసరము. మనము విశ్రాంతి గైకొనదగిన సమయము యింకను రాలేదని, విధి నిర్దిష్టమును మనకప్పగించి నింగుపునుండి ఇండియాకు తూర్పు పంజాబునుండి ప. బెంగాలుకు 10 లక్షల నుండి 20 లక్షల ప్రజలను పంపివేయు దోహదాలు అవసరమేర్పడదని రాష్ట్రపతి చెప్పుచున్నారు. భారతదేశములో ముస్లిములకు భద్రత చేకూర్చుటకై మహాత్ముడవలంబించిన పైభరిరెయి అలుపెరుగని ప్రాణమును బలిగొనెనుచున్నారు. గాంధిమహాత్ముని మరణముల్ల భారతదేశమునకును, ప్రపంచమునకుకలిగిన మహా నష్టమును రాష్ట్రపతి వివరించుచున్నారు. కాశ్మీరు భారతదేశములో చేరుటల్లను, హైదరాబాదు దేశకూటమువల్లను కొన్ని సమస్యలుత్పన్నించిరివని, ఇవి పరిష్కారముకావలసి యున్నవని, లక్షలాది ప్రజలకును, దేశమంతటికిని ఈ సమస్యలు ఆందోళనలిగించు చున్నవని రాష్ట్రపతి చెప్పుచున్నారు.

'సింధు' తొలగించి 'ఆంధ్ర' చేర్చాలి

భారత జాతీయగీతంలో చేయవలసిన మార్పు

కర్నూలు, ఆగస్టు 12: భారతి జాతీయగీతమైన 'జనగణమన' పాటలో సింధు అన్నపదం తొలగించి 'ఆంధ్ర' అన్న పదం చేర్చవలెనని శ్రీ దండి వంకటసుబ్బాశాస్త్రిగారు శాసనిక విజ్ఞాపనమితి అధ్యాత్మ మనపరిగిన ఒకసభలో నుడివెరి. ప్రస్తుత భారతదేశంలో సింధురాష్ట్రంలేదు కనుకను, పాటలోని 'ద్రావిడోత్కల వంగ' ఆంధ్ర ప్రాంతానికి ప్రాతిపదికగా నుండుటకు కనుకను ఈ మార్పుచేయుట సమంజసమని, దేశవాసులు ఈ విషయమై ఆలోచించవలెనని శ్రీ శాస్త్రిగారు విజ్ఞప్తిచేసెరి.

ఆంధ్రదేశంలో గాంధిస్తారకనిధి

ఇంతవరకు వసూలు 20 వేలు మాత్రమే

విజయవాడ, ఆగస్టు 12: ఆంధ్రదేశంలోని వివిధజిల్లాలలో గాంధిస్మారక నిధికి ఇంతవరకు 20

భారత్ బ్యాంకు లిమిటెడ్

భద్రత, నమ్మకముతో కూడిన, ఆదర్శ పద్ధతులమీద నడుప బడు చున్నది.
మీకు సమీపములో నున్న మా బ్రాంచి ఆఫీసుకు దయచేయండి మీకు ఉపయోగించగలదు.

సురక్షితమైన బ్యాంకుయొక్క చిహ్నము

IAS (D) LTD



మన కష్టం లేని అతిథులు తొలగిరి.

నల్లులు చిగటాలు, దోమలు—ఈగలు కూడా ఇకమీద బాధ పెట్టవు. 'వెల్‌కం' డి.డి.టి. పౌడరు నీటిలో కలిపితే శీఘ్రంగా ఒక ద్రావకం తయారౌను. గోడలనుగాని, పడకలనుగాని, బల్లలను కుర్చీలను మొదలైన సామానులనుగాని కిటికీ కర్టెనులను గాని పుంచడానికి మీకు ఇంచుమైన అపాయములేక పే, ఆ ద్రావకాన్ని వాటిమీద జల్లవచ్చును. ఈగలబాధ నివారించడానికి పెత్తప్రోగులమీద కూడా ఉపయోగించండి. మరియు అవు, కుక్క, పిల్లి మొదలైన పెంపుడు జంతువులమీద కూడా ప్రయోగించి వాటి ఒంటిమీద వుండే కిటకాదులను పోగొట్టవచ్చును. 'వెల్‌కమ్' డి.డి.టి. ద్రావకం చాలా తక్కువ ఒదగ వస్తుంది, తయారుచేయుట కూడా సులభము; పౌడరు నీళ్లతో కలిపితే చాలు. నిర్బాధకములును విశ్వసనీయములైన ఔషధాలను లోకప్రసిద్ధిపొందిన సంస్థచే చేయబడిన 'వెల్‌కమ్' డి.డి.టి. ఆరు నెలల కాలానికి మీకు క్రిమికీటకాదుల బాధయున్న [illegible] వుండదన్నమాట.

వెల్‌కమ్ బ్రాండ్ డి.డి.టి.
వెదజల్లలగిన పౌడి

D.17

బర్రోస్ వెల్‌కమ్ అండ్ కంపెనివారి తయారీ.

సంపూర్ణమైన సైకిలు ఇదిగో!



సహజముగా ఇది ఫిలిప్సు సైకిలు - మారిరిలోను, పని తనములోను పరిపూర్ణమైన సైకిలు... చూచుటకు అందమైన సైకిలు కూడాను... గట్టిది, నమ్మకమైనది, ఎంతటి మోటుపాడుకైనా ఆగేటట్లు అమర్చబడినది.. లోనాటిప్రదేశానికి ఆదర్శ ప్రాయమైనది—నగరి వీధులకు పరిపూర్ణంగా సరిపడి ఉండేటటువంటిది. సంవత్సరాలకొలది శ్రమలేని సుఖమైన సైకిలు ప్రయాణాన్ని మీకిచ్చే సైకిలు కావలసినట్లయితే, ఫిలిప్సు సైకిలు ఒకటి కొనండి.

ఫిలిప్స్

అందముగా కనపడే సైకిలు—మన్నేటట్లు నిర్మించబడినది. KP 77

J. A. PHILLIPS & CO. LTD., BIRMINGHAM, ENGLAND



ఒకసారి మాత్రమే
కు రె యి న
వాడినయెడల
తా మ ర
నయమగును. ప్రతిచోట అమ్మబడును.
పవెల్సు లిమిటెడ్, బొంబాయి!
POWELLS LTD
BOMBAY NO.

కమ్యూనిస్టు చర్యల ఖండన

విజయవాడ సభలో ప్రముఖుల ప్రసంగాలు

విజయవాడ, ఆగస్టు 9: చెన్నరాష్ట్ర శాంతిరక్షణ ఆర్డినెన్సు, ఫకాలంలో అమలు జరుపడినందుకు ప్రశంసించుచును, కమ్యూనిస్టుల జాతివ్యతిరేక చర్యలను అరికట్టుటకు గాను అధికారులు యింకను కఠిన చర్యలకు గడంగవలసిందనీ, గత వారంలో యిక్కడ శ్రీ సి. రాజగోపాలాచార్యగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో పలువురు తమ అభిప్రాయమును వెల్లడించిరి. కమ్యూనిస్టుల దురంతముల నరికట్టుటకు గాను ప్రభుత్వము తీసుకొనుచున్న చర్యల విషయమై ప్రజాభిప్రాయము తెలుసుకొనుటకుగాను జిల్లా మాజిస్ట్రేటు ఆర్. ఎస్. మలయప్పన్ కమ్యూనిస్టేతర పక్ష ప్రతినిధులతో ఒక బహిరంగ సభ నేర్పాటు చేయించెను. డెప్యూటీ పోలీసు సూపర్నెంటు ఎం. ఎల్. థామస్ గారు ప్రసంగించుచు కమ్యూనిస్టుదురంతాల నరికట్టుటలో ప్రజలు అధికారులతో సహకరించుచున్నందుకు అభినందించిరి. స్వాతంత్ర్యం పేరిట కమ్యూనిస్టులు ఘోరదురంతాలు చేయుచున్నారు. వీరిదుశ్చర్యలనరికట్టి శాంతిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వము మీద ఉన్నది. కమ్యూనిస్టు దురంతాల నరికట్టుటలో ప్రజలు అధికారులతో ఎట్లు సహకరించుచున్నారో వివరించుచు ఒకప్పుడు కమ్యూనిస్టులకు బలంగా నున్న కౌటూరు గ్రామవాసులే జాలాది వెంకటేశ్వర్లు అను ప్రముఖ కమ్యూనిస్టును పట్టి పోలీసులకు అప్పగించినారని చెప్పిరి. సాధ్యమైన చోట్ల సమ్మెలు చేయవలసిందని ఆదేశించుచు కమ్యూనిస్టు పార్టీవారు కరపత్రములను వేసిరి. కమ్యూనిస్టుల చర్యల నరికట్టుటకు గాను కమ్యూనిష్టేతర పక్షీయులందరు కమ్యూనిస్టుల విధానం జేశాని కేవిధంగా అరిష్టం కలిగించగలదో నిరూపించుచు ప్రచారం చేయవలెనని సూచించిరి. అప్పుడే ప్రజలలో కమ్యూనిస్టు వ్యతిరేకత ఏర్పడి వారిని అణచుటకు కృషిచేయగలరు. అని థామస్ గారు చెప్పిరి.

ఇటువంటి బహిరంగ సభలలో ఇదే ప్రథమం. జిల్లాలోని పలుప్రాంతముల నుండి దాదాపు 200 మంది ప్రతినిధులు సభకు హాజరైరి. పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు కాకాని వెంకటరత్నంగారు ప్రసంగించుచు కమ్యూనిస్టుల దురంతాల నరికట్టుటకుగాను ప్రభుత్వంశ్రద్ధ తీసుకొనుచుండుటచలన వారు అజ్ఞాతంగా గడుపుట ప్రారంభించినారని చెప్పిరి. అంతమాత్రంచేత వారి దురంతాలంగి పోయినవని భావించుటకు వీలు లేదు.

ప్రస్తుత ప్రభుత్వమును దౌర్జన్యపద్ధతుల ద్వారా పడగొట్టవలెనని కమ్యూనిస్టులు కుట్ర పన్నుచున్నట్లు నా వద్ద రికార్డు ఉన్నది. ఇటువంటి పరిస్థితిలో కాంగ్రెసువాదులందరు పోలీసులతో సహకరించి కమ్యూనిస్టుల నణచవలెను. ఈ విషయంలో కాంగ్రెసువాదు లెవ్వరు బంధుత్వములను పాటించరాదు. మునగాలలోని ఒక కమ్యూనిస్టు రాజకీయభేదాలున్నవను కారణంతో తను మామగారిని హత్యచేసెను. అని వెంకటరత్నంగారు చెప్పిరి. శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ (ఎం. ఎల్. ఎ.) గారు ప్రసంగించుచూ కొన్ని కొన్ని చోట్ల పోలీసులు కమ్యూనిస్టుల అణచుట అను పేరుతో తమ హద్దులను దాటి ఘాతుకంగా ప్రవర్తించుచున్నారని తీవ్రంగా విమర్శించిరి. కాంగ్రెసు వాదులు బ్రిటిష్‌వారితో పోరాటము సాగించుచున్న కాలంలో కూడ పోలీసు జులుం యింత ఘోరంగా లేదు. ఈ పోలీసు జులుం ప్రభుత్వమునకు తలవంపులు తెచ్చుచున్నది. కొన్ని సమయాలలో పోలీసులు కమ్యూనిస్టులతో ఏకీభవించుచున్నారని నా అభిప్రాయం. అని సీతామహాలక్ష్మమ్మగారు చెప్పిరి. అందుకు ఆమె కైకలూరు జైలునుండి కమ్యూనిస్టులు తప్పించుకొని పోవుటే దృష్టాంత మని చెప్పెను. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందుల ఓబులరెడ్డి గారు ప్రసంగించుచు కమ్యూనిస్టులకు రహస్యంగా సహాయంచేయుచున్న వారందరు, అనేకమంది త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యమును కాపాడే ఏజెంట్లకు అమ్ముచున్నామను విషయం, గుర్తించుకోవలెనని హెచ్చరించిరి. తర్వాత శ్రీ గుడ్డిరాల బలరామకృష్ణయ్య; యస్. అన్నపూర్ణమ్మ, నూకల పిరరాఘవయ్య (ఎం. ఎల్. ఏ) గార్లు ప్రసంగించిరి. కమ్యూనిస్టు దురంతాల నణచుటలో ప్రజలందరు పోలీసులతో సహకరించవలసిందని తీర్మానించిరి. (స్వ. వి.)

మదరాసు హార్బరును దక్షిణమున ఇనప పంటెనవరకు పెంచాలను సూచనను నిరాకరించాలని కార్పోరేషను సంఘంవారు 11 తేదీ సాయంకాలం రహస్యంగా చర్చించిన పిమ్మట తీర్మానించిరి.

ఆచార్య భన్సాలీ ప్రాయోపవేశం

శ్రీమతి జ్ఞానకుమారి హెడా ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 11: రజాకార్ల దోపిడీలు, దౌష్ట్యాలూ అంతకంతకు అధికమగు చుండుట ఆచార్య భన్సాలీకి ఆవేదన కలిగించెనని, అందువల్లనే అట్టి స్థితిలో నిజమైన సత్యాగ్రహికగల ఏకైక మార్గమయిన ప్రాయోపవేశమునకు ఆయన మరల పూనుకొనెనని సంస్థానకాంగ్రెస్ కు చెందిన శ్రీమతి జ్ఞానకుమారి హెడా గారు, ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చుచు, తెలిపిరి. శ్రీమతి హెడా ఇటీవల భన్సాలీ గారు పరంగల్ జిల్లాలో చేసిన పర్యటనలో పాల్గొనిరి. జరిగిన దోపిడీలు, దౌష్ట్యములగురించి హృదయ విదారకమైన ఉదంతములు తమకు తెలిసినవనీ, ముఖ్యముగ స్త్రీలు తెలిపిన అత్యాచారముల వివరములు భన్సాలీగారికి విపరీత మనోవేదనకలిగించెనని, ఒక్కొక్కప్పుడు ఆయన విని భరింపజాలని ప్రత్యుత్తరములు వచ్చెడి ప్రశ్నలను వేయకుండుట మంచిదనికూడ తాము అనుకొనిరని జీవితము దుస్సహముగ నున్నదనిఆయన తరచు అనుచువచ్చెనని, ఆయన ప్రాయోపవేశము చేయనున్నాడని సావిత్రీరెడ్డిగారు తాము గ్రహించిరనికూడ ఆమె తెలిపెను.

ఎన్ని గ్రామములు చూచిరని అడుగగా, రజాకార్ల దాడులకు పాదాక్రాంతమైపోయిన సంస్థానం అంతటిలో తాము చూచినది చాల కొద్ద ప్రాంతమేనని, మధిరతాలూకా 15 గ్రామాలకు మాత్రమే తాము వెళ్లగలిగిరని, పర్యటన 12 రోజులుజరిగెనని ఆమె అనెను. ఈ పర్యటన వల్ల పోలీసులు, సైనికులు రజాకార్ల దండును వెంటవేసుకొని గ్రామములమీదికి పోయి, గ్రామస్థులు కాంగ్రెస్ అనుకూలురని ఆరోపించి ఎట్టి అత్యాచారములనైన చేయవచ్చునన్నది తమకు తెలిసినదనిరి. తాము కాజీపేట జిల్లెరని, అచ్చట రజాకార్లు తప్ప మరెవ్వరూ లేరని, వారు తమకు స్వాగత మిచ్చిరని, వారితో తాము చాలసేపు మాట్లాడిరని, దానినిబట్టి వారు స్వతహాగా అమాయకులు కారని, క్రమశిక్షణగలవారు, కొన్ని సందర్భములలో అయిష్టముగ కూడ, ఇట్టి అత్యాచారములు జరుపుచుండిరని, తప్ప అంతయు హైదరాబాదులోని వారిసంస్థది, నాయకులదేనని, వారే ఏది యెట్లుచేయవలనో పూర్తిధీరముతో ఉత్తరువులు పంపుచుండిరని ఆమె అనెను.

ఆప్రాంతములలో కమ్యూనిస్టుల కేమైన పలుకుబడికలదా అని అడుగగా, వారి పలుకుబడి క్షీణించిపోవుచున్నదని, అయితే ముస్లిమేతర సంఘద్రోహ శక్తులు అరాజకస్థితిని అదనుగ తీసికొని నిస్సహాయులైన గ్రామీణుల ఆస్తి ప్రాణాలకు అపాయముకలిగించుచుండిరని, వారు త్రివర్ణపతాకము చేతపట్టి కూడ దుశ్చర్యలు జరుపుచుండిరని, అయితే ఇప్పుడు వారి సంగతి బయటపడెనని కనుక బాహాటముగ ఏమియు చేయలేకుండిరని ఆమె అనెను.

తమ పర్యటన ప్రబోధము విషయమై శ్రీమతి హెడా ఇట్లనెను: ఇందువల గ్రామీణులలో అత్యాచారములను ధైర్యముగా యెదుర్కొనవలెనన్న స్థయిర్యముకలిగినది. ఈప్రబోధము ఇంకను జరిగిడితే కాని భన్సాలీగారికది దుస్సాధ్యమై పోయినది. కష్టాలు కడగండ్లు గురించి దీనారవములు ఆయనను అంతిగా కలచి వేసినవి. ఆయన కృషినిష్ఫలము కాజాలదు. రజాకార్లకు, ముఖ్యముగా ఆయనను కలిసికొని మాట్లాడినవారికి వివేకముకలిగించును.

నిజాం సమస్య

ఎం. బి. గౌతమ్ ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 12: 'హైదరాబాద్ సమస్యపై హైదరాబాద్ ఇండియాలమధ్య ఒక పరిష్కారమును కుదుర్చుటకుగాను సర్ మీర్జా ఇస్మాయిల్ ఇండియా ప్రభుత్వంతో దౌత్యం నెరపుచున్న సమయంలో, నిజాం ప్రధాని మీర్ లాయకాలీ మిగిలిన 4 గురు ఇత్తేహాద్ మంత్రులు రాజీనామా చేసెదరని బెదరించుట మీర్జా ఇస్మాయిల్ దౌత్యం విఫలమగుట, ఢిల్లీలో కొత్త ఏజెంటు జనరల్ నియమింపబడుట మొదలగువాటిని బట్టిచూడగా నిజాం ప్రభుత్వం స్వతంత్రంగా వ్యవహరించలేదనీ, అల్పసంఖ్యాకులైన ముస్లిల ప్రాబల్యమునకు లోనైఉన్నదనీ స్పష్టమగుచున్నది' అని హైదరాబాద్ ఆదిత్యాంధ్ర స్వతంత్ర సమితి అధ్యక్షుడు ఎం.బి.గౌతమ్ నేడొక ప్రకటన చేసెను. ప్రస్తుత క్లిష్ట పరిస్థితులనుండి సంస్థానమును రక్షించవలసిన బాధ్యత నవాబుమీదే ఉన్నది. నిజాం ప్రభుత్వములోని ముగ్గురు మంత్రులు జి. రామాచారి, జె. వి. జోషి, మల్లికార్జునప్పగార్లు తమపదవులకు రాజీనామా లిచ్చుటకు గల కారణములను పరిశీలించగా యింతవరకు సంస్థాన ప్రజల రక్షకులని చెప్పబడుచున్న రజాకార్లే సంస్థానంలో దురంతాలను జరుపుచున్నారను విషయంస్పష్టమగుచున్నది. అని వారి ప్రకటనలో కలదు.

డిటెన్యూల సంఖ్యలు

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు

మదరాసు, ఆగస్టు 12: 1948 ఫిబ్రవరి నండి రా. సేవా సంఘంవారు 374, ముస్లిముసేవనలు గార్డు 51, కమ్యూనిస్టు 476మంది అరెస్టు చేయబడిరి. వారిలో 365, రా సే. సంఘంవారు, ము. సే. గార్డు 28 మంది విడుదల చేయబడిరి. హైకోర్టువారు హెబియసు కార్పసు అపీలు ప్రకారం 8. 12, 13 గురు నిర్బంధదల చేయించిరి. వారిలో ము. లీగు గార్డు 9 గురిని మాత్రం ప్రభుత్వంవారు తిరిగి అరెస్టుచేసిరి.

హైకోర్టులో డిటెన్యూల తరఫున దాఖలు చేసిన హెబియసు కార్పసు పిటిషనులలో రా. సే. సంఘంవారివి 65లో 57 నిరాకరింపబడి 8 అంగీకరింపబడినవి. ము. లీగువారివి 25 లో 12 అంగీకరించబడి 6 నిరాకరింపబడి 7 మిగిలియున్నవి; కమ్యూనిస్టులవి 75 లో 13 అంగీకరించబడి, 9 నిరాకరించబడి 53 వాయిదా వేయబడినవి.

అని మంత్రి గోపాలరెడ్డిగారు రజాఖానుగారి ప్రశ్నకు బదులు చెప్పగా దానిపై అనేక ఉప ప్రశ్నలు వచ్చెను. వాటికి జవాబుగా మంత్రిగారు యీ దిగువ సమాచారం తెలిపిరి.

ముస్లింలీగు సేవనలు గార్డు తుమాపణ కోరినంతమాత్రాన విడుదలకుండుటకు కారణములు వేరే గలవు. రా. స్వ. సేవక సంఘంవారు గాంధి హత్య వెంటనే అరెస్టు చేయబడిరి. తరువాత వారి సందర్భంలో ప్రమాదం తొలగినందున ఎక్కువ మంది విడుదల చేయబడిరి. ముస్లిముల విషయమున యింకను తీవ్ర పరిస్థితులు తొలగలేదు, బిగువు తగ్గలేదు, కనుక వారిని విడుదలచేయ వీలులేదు.

రజాఖాను—బిగువు తగ్గుటకు పరిస్థితులు సదును చేయుటకు ఏమి చేయవలసి యుండునో సూచిస్తారా? మంత్రి — ఇంకను కొంతకాలం వారు జెయిలులో నుండనిచ్చుటే. లీగు గార్డులు తిరిగి తుమాపణలు యిస్తే విడుదలగూర్చి ఆలోచిస్తాం. అడ్వయిజరీ కౌన్సిలువారు ఎందరి కేసులు విచారించిరో, ఏమి సలహా చేసిరో, అందువల్ల ఎందరిని విడుదల చేస్తిమో, వివరాలు చెప్పుట ప్రజాక్షేమానికి మంచిదికాదు. స్వాతంత్ర్య వార్షికోత్సవమునాడు విడుదల చేసేది శిక్షితులయిన ఖయిదీలనుగాని డిటెన్యూలనుగాదు. సెలవారీగా డిటెన్యూల సంఖ్యలు ప్రకటిస్తారా అని బీగం అమీరుద్దీను అడుగ, ప్రశ్నిస్తూవుంటే జవాబు చెపుతూ వుంటామని మంత్రిగా రనిరి. పార్లమెంటులో అట్టి ఆచారం వుందని ఆమె సూచింపగా, మా ప్రభుత్వ పద్ధతులు వేరని రెడ్డిగా రనిరి.

పాఠశాలలందు వైద్యపరీక్ష

పాఠశాలలందు విద్యార్థులకు వైద్య పరీక్ష చేయించుటకాక స్కీము ప్రభుత్వంవారి ఆలోచనయందున్నదని విద్యాశాఖమంత్రి అవినాశలింగం చెట్టిగారు నిన్న అసెంబ్లీలో బీగం అమీరుద్దీన్‌గారికి జవాబుగ చెప్పిరి. ఎందు కాలస్యమయిందని అడుగ, వట్టి వైద్యపరీక్ష చేసి ఊరుకున్న చాలదు. తరువాత చికిత్సలు, యితర సదుపాయాలు అన్నికూడ చూడవలసి యుండును కనుక ఆలస్యమయిందని, మంత్రి గారు చెప్పిరి.

మదరాసులో బస్సులు

మొత్తం 300 బస్సులు నగరంలో నడిపించా లనుకున్నాము. 253 ప్రస్తుతం నడుస్తున్నాయి. బస్సులనునిలిపి టిక్కెట్లు చెక్కింగుచేసేపద్ధతి మానివేయమని ఉత్తరువు చేశామని మంత్రి గోపాలరెడ్డిగారు ప్రశ్నోత్తరముల సమయమున చెప్పిరి. డీసెలు ఆయిలు బస్సులనడిపేందుకు ఖర్చు తక్కువేగాని కొనడానికి ఎక్కువే అయింది, ప్రయాణానికి సుఖంగా నుంటుందని, రాఘవయ్యగారికి జవాబుగ చెప్పిరి.

సరిహద్దు భద్రత

హైదరాబాదు సరిహద్దులందు భద్రత కాపాడుటకై ఎంత శ్రద్ధ తీసుకోవాలో అంతశ్రద్ధ ప్రభుత్వంవారు తీసుకుంటున్నారనియు, వివరాలు తెల్పుట శ్రేయస్కరం కాదనియు, మంత్రి గోపాలరెడ్డిగారు ని. వెంకటసుబ్బయ్యగారికి ప్రత్యుత్తరంగా తెలిపిరి.

ప్రభుత్వచర్యలు సంతృప్తికరంగా లేవని ప్రజ లనుకుంటున్నారని తెలుసా, అని నాగప్పగారడుగ, ప్రజలకు భాగా తెలియదని మంత్రిగారనిరి. హైదరాబాదు నుండి పారిపోచ్చిన వారికి సదుపాయాలు చేస్తున్నారనియు, ఆలంపూరునకు అవతలివైపు నిజాంసేనలువచ్చినా, యిపలకు రాకుండా తనుశ్రద్ధ వహించుచున్నామని యు మంత్రిగారు తెలిపిరి.

అడ్వకేటు జనరలుని మార్చేఉద్దేశం ప్రభుత్వంవారికి లేదనిరి.

గౌ॥ రాజగోపాలాచారిగారికి సన్మానము రిపన్ భవనాలలో నివ్వాలా, స్టాడియంలో నివ్వాలా అను విషయం గూడ రహస్యంగానే చర్చించిరి.



భారతదేశ స్వాతంత్ర్య ప్రథమ వార్షికసమయమున మా అభినందనములు

ఉమా ప్రింటర్సు, 4-32 తాతా ముత్తియప్పవీధి, మదరాసు.





విశిష్టతతో పాటు నమ్మకము, గట్టిదనము

వాచీకి వుండవలసిన ముఖ్యగుణాలు నమ్మకము, గట్టిదనము. అనగా దైనందిన ఖచితంగా చూపుట. ఎంత మోటుగా వాడినా నాలకాలం పనిచేయగల్గుట 'వెస్టెండ్' రేసులలో విశిష్టమైన డిజైను ఎంత పరిపాటిగా నుండునో, యీ గుణములన్నియు 'వెస్టెండు'లో అంత స్వతస్సిద్ధముగా నుండును. టైంపీస్‌లుగా అవిజీవిత పర్యంతం నృప్తికరంగా పనిచేయును. వస్తువులను రక్షించు విషయములో అవిగర్వకారణముగా నుండును.

స్టాకునుండి ఆర్డరులను నిర్వహించుటకు మా ఛాయశాఖల పాటుబడుదుము. కాని సప్లయిలు యింకను పూర్తిగాలేవు. ప్రకటించిన రకాలన్నీ సప్లయిచేయుటకు సాధ్యముకాకపోవచ్చును.

8''' బిజాయ్ నెమి - తిన్
పేటెంట్ ఎవర్‌బ్రైట్ స్టీల్ .... రు. 180
12''' బిజాయ్ నెమి - తిన్
పేటెంట్ ఎవర్‌బ్రైట్ స్టీల్ .... రు. 180

వెస్టెండ్ వాచ్ కంపెనీ,
బొంబాయి అండ్ కలకత్తా.

WEST END WATCH Co.
BOMBAY CALCUTTA

రిజిస్టర్డు నెం. 8322



ఈ సబ్బు ప్రసిద్ధిగాంచిన ఎర్రచెర్రీస్ సబ్బులాగే ఎల్లప్పుడూ ఉపయోగించండి. మీకు ప్రయోజనకరముగా యుండును.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
(స్థాపితము: 1911;) "గొప్ప భారతీయ జాయింటు స్టాక్ బ్యాంక్"
మాహోంసేవింగ్సు అఫ్ అకౌంట్సు సాటిలేని సౌకర్యములనొసగును
వివరములకు దక్షిణ యిండియా బ్రాంచీలలో దేనికైనను వ్రాయుడు.

దక్షిణ యిండియా బ్రాంచీల జాబితా

ఆదోని, అంబాజి, ఆల్వియా, అంబాసముద్రం, బెంగుళూరు, బళ్లారి, బెజవాడ, కాలికట్, కన్నమూరు, చిదంబరం, చైనాబజారు (మద్రాసు), కాకినాడ, కొచ్చిన్, కోయంబత్తూరు, కూనూరు, కడప, కారైకుడి, కరూర్ (త్రోబాలం), దిండిగల్, ఏలూరు, ఎర్నాకులం, ఈరోడ్, గుంటకల్, గుంటూరు, కడూర్, కొల్లాయం, కొత్తూర్, కోవిలపట్టి, కుంభకోణం, కర్నూలు, మద్రాసు, మదురై, మంగళూరు, మౌంట్‌రోడ్ (మద్రాసు), నంబ్యాల, పొల్లాచ్చి, పమ్బన్, క్విలన్, రాజమండ్రి, రాజపాలయం (రామనాడ్ జిల్లా), సేలం, పాత్తూరు, రాజేంద్రగూడెం, రాడిపత్రి, రంగపూరు, తేని, తిరువన్నేవేలి తోళ్ళ, తిరువల్లేవేలి జంక్షన్, తిరుపూర్, తిరువారూర్, తిరువినానల్లి, త్రిచూర్, టుటికొరిన్, ఉదుమలపేట, వెల్లూరు, విరుదునగర్,
బ్యాంకుయొక్క అన్నిడిపార్టుమెంటు ఎగ్జిక్యూటివ్ మరియు ట్రస్టీ వ్యాపారమును చేయును.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, G.T. Madras.